RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 216 గురువారం, డిసెంబర్ 18 2025, పేజీలు - 8 వెల : 3/-







## తెలంగాణలో మూడవ డిస్కం ఏర్పాటుకు

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెండు విద్యుత్ పంపిణీ సంస్థలకు అదనంగా మూడవ డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంల పరిధి చాలా ఎక్కువగా ఉండటం, విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల నిర్వహణతో డిస్కంలపై పెరిగిన ఆర్థిక భారంతో పాటు ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం మూడో డిస్కం ముఖ్య ఉద్దేశం అని తెలుస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న సదరన్, నార్త్ర్న్ డిస్కమ్స్ తో పాటు ఈ కొత్త డిస్కం పనిచేయనుంది.రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలకు ప్రతిసారీ కోర్టు అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలో రూ.10 వేల పూచికత్తుతో పాస్‌పోర్టు ఇచ్చేందుకు కోర్టు అనుమతించింది. అయితే మార్చి 3లోగా పాస్‌పోర్టు తిరిగి అప్పగించాలని కోర్టు ఆదేశించింది. దావోస్ సదస్సులో తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించేందుకు సీఎం రేవంత్ ప్రతినిధి బృందంతో కలిసి పాల్గొననున్నారు. ఈ నిర్ణయం వల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక ఇబ్బంది తగ్గడంతో పాటు పలు సంక్షేమ పథకాల అమలుకు మెరుగుపర్చడం జరుగుతుందనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

## 16 మంది అరెస్ట్‌లపై మావోల

# సంచలన ప్రకటన



**హైదరాబాద్, డిసెంబర్ 17:** ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టుల అరెస్ట్‌పై మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేశారు. టీజీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ రిలీజ్ అయ్యింది. కకర్ బుడ్డి , బాబ్జీ పేట్ గ్రామాల పరిసరాల్లో నిరాయుధంగా ఉన్న మావోయిస్టుల అరెస్ట్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తెలంగాణ లో కొనసాగుతున్న ప్రజాస్వామిక వాతావరణానికి, ప్రజల అభిష్టానికి ఈ అరెస్టులు ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించింది. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన కగార్ యుద్ధానికి మద్దతు ఇవ్వొదని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాసింది.ఇతర ప్రతిపక్ష పార్టీలు, సంఘాలు తెలంగాణలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందు నుంచి కొనసాగుతున్న ప్రశాంత వాతావరణాన్ని కొనసాగేందుకు వీలుగా ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు వీలుగా ఉద్యమించాలని పిలుపునిస్తున్నామని లేఖలో పేర్కొంది. మావోయిస్టు ముక్త్ (దేశంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీలను, భావజాలాలను లేకుండా చేయడం) ప్రతిపక్ష ముక్త్ లక్ష్యంతో కగార్ యుద్ధాన్ని అమలు చేస్తోందని లేఖలో విమర్శించింది.ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ నినాదాలతో దేశంలోని అన్ని పార్టీలను నిర్వీర్యం, నిర్మూలన చేసే పథకం ప్రకారం ముందుకు పోతుందని విమర్శించింది. ఎలక్షన్ కమీషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ, ఇతర రాజ్యాంగ సంస్థలను, వ్యవస్థలను తన కంట్రోల్‌లో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పాతర వేసిందని.. దానికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణగా వెల్లడించింది. వారు కొనసాగిస్తున్న ఆర్థిక పాలసీలు కార్పొరేట్ల ప్రయోజనాలకు మాత్రమే అని.. వారు తెస్తున్న పాలసీలు, చట్టాలు దేశంలోని ప్రజలకు, పార్టీలకు, సంఘాలకు అన్ని వర్గాలకు ప్రమాదకరమే అని లేఖలో తెలిపింది. అందరూ ఏకమై ఆర్ఎస్ఎస్ - బీజేపీలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతున్నామని తెలంగాణ రాష్ట్ర కమిటీ లేఖలో పేర్కొంది.

## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను

# కొట్టివేసిన స్పీకర్




**హైదరాబాద్ :** బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పు వెలువరించారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్‌లపై వచ్చిన ఫిరాయింపు ఆరోపణలను తోసిపుచ్చారు. ఫిరాయింపులపై ఎలాంటి ఆధారాలు లేవని తేల్చిచెప్పారు. వారిపై అనర్హత వేటుకు నిరాకరించారు. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై స్పీకర్ ఎలాంటి విచారణ జరుపకుండా నెలలపాటు సాగదీసిన సంగతి తెలిసిందే. దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ఎమ్మెల్యేలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ సాగదీతపై ఇప్పటికే సుప్రీంకోర్టు పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. స్పీకర్‌పై పలు వ్యాఖ్యలు చేసింది. మూడు నెలల్లో తేల్చాలని, జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 21తో గడువు ముగిసినా, తేల్చకపోవడంపై మండిపడింది. స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాదు నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని గత నెల 17న తుది గడువు విధించింది. 'స్పీకర్ చర్యలు కోర్టు ధిక్కారమే. నాలుగువారాల్లో నిర్ణయం తీసుకోండి. లేదా నూతన సంవత్సరం వేడుకలు ఎక్కడ జరుపుకోవాలనుకుంటున్నారో నిర్ణయిం చుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీంతో ఈ నెల 18వ తేదీ (గురువారం)లోగా ఏదో ఒక నిర్ణయం తీసుకోకుంటే స్పీకర్ కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉన్నది. కాబట్టి హడావుడిగా తీర్పు వెలువరించారని చర్చ జరుగుతున్నది.కాగా, ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చామని, మిగిలిన పిటిషన్లపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ సుప్రీంకోర్టును కోరే అవకాశం ఉన్నదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గతంలో నోటీసులు ఇవ్వగా, ఇప్పటివరకు ఎనిమిది మంది మాత్రమే సమాధానం ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేరుగా స్పీకర్‌ను కలిసి సమాధానం ఇవ్వడానికి మరికొంత సమయం కోరారు. దానం నాగేందర్ ఇప్పటివరకు స్పందించలేదు. గురువారం నాటి సుప్రీంకోర్టు విచారణ పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

## బాబోయ్ చలి



**హైదరాబాద్ :** తీవ్రమైన చలితో తెలుగు రాష్ట్రాలు వణికిపో తున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నా యి. తెలంగాణలో గత పదేళ్ల రికార్డులను బద్దలు కొడుతూ చలి తీవ్రత కొనసాగుతో ంది. దాదాపు చాలా జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్ర తలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యాయి. వచ్చే నాలుగు రోజులు మరింత తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల ఈ పరిస్థితి నెలకొందని వాతావరణ శాఖ చెబుతోంది. రాబోయే 3 రోజుల పాటు చలి ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అతిశీతల గాలుల తోపాటు పొగమంచు పెరిగే అవకాశం ఉందని వాతా వరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ విశ్లేషణ, వాతావరణ హెచ్చరికలను జారీ చేసింది..


## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# దిమ్మతిరిగే ఫలితాలు



**మెదక్ జిల్లా, డిసెంబర్ 17:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు.ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని. కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు.ఆనాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.

# తయారీ రంగంపై దృష్టి పెట్టాలి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు.ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉంద న్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణిం చారు. కానీ విచారం ఏమిటంటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుం దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు.రాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్ , లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు.

## సింహాల గడ్డపై ఉన్ననూ సొంతింట్లో


# ఉన్నంత గర్వంగా ఉంది



ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రశంసించిన ఆయన.. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. భారతీయుల తరపున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపి యాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

## ఫలితాల కోసం పరీక్ష రాసిన విద్యార్థిలా

# ఎదురు చూస్తా



**అమరావతి, డిసెంబర్ 17:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు.వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనేదే బి జే పి ప్రభుత్వ ఉద్దేశం

**వస్తావా తెలంగాణ కంటోన్మెంట్ /18.** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజీ నరేగా) పథకాన్ని రద్దు చేసి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీ వికామిషన్ - గ్రామీణ్ ( వీబీ - జీ - రామ్ - జీ) పేరుతో బిల్లును లోక్ సభ లో ప్రవేశపెట్టడాన్ని,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ డి సి సి అధ్యక్షులు దీపక్ జాన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఎమ్ జి రోడ్ లోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని, కేంద్రంలోని బి జే పి ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీ గారి పట్ల చూపిస్తున్న వివక్షను, ద్వేషాన్ని ఖండించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనే దురుద్దేశంతో ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు కనీస పని దినాలు కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని,ఇంతకుముందు ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉందని, నేడు బిజెపి



ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరించి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చుకోవాలనే దురుద్దేశంతో ఈ పథకంలో మార్పులు చేపట్టిందని, అలాగే ఈ దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ పేరు కూడా తొలగించాలని చూస్తుందని, కావున ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, పీసీసీ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లాలలో జరిగిన ధర్నాలు రేపు గ్రామస్థాయి వరకు విస్తరిస్తాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి పాత పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు పాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సికింద్రాబాద్,సనత్ నగర్ ఇంఛార్జ్ లు ఆదం సంతోష్ కుమార్,కోట నీలిమ మరియు కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## స్టేట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో వేయించిన నూతన పవర్ బోర్ వెల్ ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ వస్తావా తెలంగాణ 18/.** వార్డు 3 మడ్ ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతంలోని నల్ల పోచమ్మ తల్లి దేవాలయ సమీప బస్తీ వాసులు ఎన్నో ఏళ్లుగా మంచినీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొంటున్నారు . ఇటీవల బస్తీ వాసులు వారి ఇబ్బందిని ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకురావడంతో స్టేట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నుంచి నిధులు కేటాయించి నూతన పవర్ బోర్ వెల్ ను వేయించారు . బుధవారం బస్తీ వాసుల ఆనందోత్సాహాల మధ్య ఎమ్మెల్యే శ్రీగణేష్ నూతన పవర్ బోర్ వెల్ ను ప్రారంభించారు.ఎన్నో ఏళ్ల ఇబ్బందిని తీర్చిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలపడంతో ఎమ్మెల్యే మీ సమస్యలను తీర్చడమే నా బాధ్యత అని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, ఉత్తరయ్య, జమీల్, వినోద్, స్వప్న , శ్రీనివాస్ గౌడ్, మురళీ, షణ్ముఘం, విద్దు, మధు, లయన్ వెంకట్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# సంకేపల్లి నూతన ప్రజాప్రతినిధులను అభినందించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సంకేపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచ్ గా దేశ్పాండే శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా ఉప్పరి రవీందర్ సగర, వార్డ్ మెంబర్లు గా తాళ్లపల్లి రుక్కమ్మ, కవ్వగూడెం మల్లేశం యాదవ్, ఉప్పరి లావణ్య శ్రీనివాస్ సగర, తోకల గోవర్ధన్ యాదవ్, తోకల సబిత పరమేశ్వర్ యాదవ్ లు భారీ మెజారిటీతో విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా నూతనంగా ఎన్నికైన గ్రామ ప్రజాప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే 5 సంవత్సరాలలో గ్రామాన్ని అభివ ృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టడం కోసం క ృషి చేస్తానని, గ్రామాభివ ృద్ధికి సంపూర?ంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజా ప్రతినిధులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీసెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా బోయిన శేఖర్ విశ్వంబర



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటసివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ అపాయింట్మెంట్ లెటర్ , ఐడి కార్డులు పంపిణీ,, నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం ఆదేశాల మేరకు స్టేట్ కన్వీనర్ షేక్ మహిబూబ్ ఆధ్వర్యంలో అపాయింట్మెంట్ లెటర్ అందజేశారు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజనా సంఘ అధ్యక్షులు డాక్టర్ కునవేణు గోపాల్ చేతుల మీదగా అపాయింట్మెంట్ లెటర్ ఐడి కార్డులు పంపిణీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని శేఖర్ కార్యక్రమంలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ స్టేట్ కన్వీనర్ షేక్ మాహిబూబ్ ఎస్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జగత్ కృష్ణ పాల్గొన్నారు

## గ్రామానికి సర్పంచ్ ల కాదు సేవకుడిలా పనిచేస్తా : సర్పంచ్ నర్సుగారి కృష్ణ

- గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
తనను ఆదరించి గెలిపించిన జీడిపల్లి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను, మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో రసవత్తరంగా సాగిన ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థి పై ఘన విజయం సాధించారు, తనపై గ్రామ ప్రజలు పెట్టిన నమ్మకానికి అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని జీడిపల్లి సర్పంచ్ నర్సుగారి కృష్ణ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు గా జీడిపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ గా భారీ మెజారిటీతో నాన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు, గ్రామస్తులు తనపై నమ్మకంతో గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తద్వారా గ్రామానికి అందరి సహాయ సహకారాలతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు, ప్రజలు తనపై చూపిన ప్రేమాభిమానలు ఎన్నటికీ మర్చిపోలేనని అందుకు తగ్గట్టుగా పనిచేసి వారి మన్ననలు పొందుతానని పేర్కొన్నారు, ముఖ్యంగా గ్రామంలో పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం, వీధి స్తంభాల ఏర్పాటు, స్ట్రీట్ లైట్లు, నీటి సదుపాయం, గ్రామమంతా తిరుగుతూ ప్రజలందరితో మాట్లాడుతూ నెలకొన్న సమస్యలను నిత్యం ప్రజల మధ్యలో ఉండి గ్రామ సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామంలో చదువుకున్న యువత ఎక్కువగా ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తుండడం ఇతర ప్రాంతాల వారు ఇక్కడ వచ్చి ఉద్యోగాలు చేస్తుండడంతో స్థానిక యువతి యువకులకు ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ, వారి భవిష్యత్తుకు అవసరమయ్యే విధంగా గ్రామ చుట్టుపక్కల ఉన్న కంపెనీలలో జాబులు వచ్చే విధంగా కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు, తనను గెలిపించిన ప్రజల కోసం నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు. తన గెలుపుకు సహకరించిన మిత్రులకు, గ్రామస్తులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో శేరిగూడ పోలింగ్ అధికారిపై ఫిర్యాదు

- ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మండలం శేరిగూడ గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలపై ఫిర్యాదు చేయడం జరిగిందని స్థానిక ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ నవిత అనే పోలింగ్ అధికారిపై ఫిర్యాదు వచ్చిందని, ఇట్టి విషయమై ఉన్నతాధికారులకు తగు చర్యల నిమిత్తం నివేదించడం జరిగిందని చెప్పారు.

# సివిల్ కాంట్రాక్టర్ నుంచి రూ.11వేల లంచం రెడ్ హ్యాండ్‌గా దొరికిన బిల్డింగ్ డివిజన్ డీఈ

అవినీతి నిరోధక శాఖ దాడుల్లో బిల్డింగ్ డివిజన్ డీఈ శ్రీనివాస్ ) రెడ్ హ్యాండ్‌గా దొరికిపోయాడు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీ) కార్యాలంలో బుధవారం సివిల్ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ డీఈ శ్రీనివాస్ పట్టుబడ్డాడు. శ్రీనివాస్ సదరు కాంట్రాక్టర్ రూ. 11,000 లంచం డిమాండ్ చేశాడని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు.‘ఓయూ మానేరు హాస్టల్‌లో సివిల్ వర్క్స ట్రాక్టర్ రూ.14 లక్షల బిల్ పాస్ చేయడం కోసం బిల్డింగ్ డివిజన్ డీఈ శ్రీనివాస్ రూ. 11 వేలు లంచం అడిగాడు. వారం రోజుల కింద ఫోన్ పే ద్వారా రూ. 5,000 పంపాడు కాంట్రాక్టర్. మిగిలిన రూ. 6 వేల ఇవ్వాలని శ్రీనివాస్ సదరు కాంట్రాక్టర్‌ను వేధించాడు. దాంతో.. బాధితుడి ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం అని డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.



## పెండింగ్ చాలాన్లకు డబ్బులు వసూల్.

**హైదరాబాద్:** పెండింగ్ చాలాన్ల విషయంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్రావుపై బదిలీవేటు పడింది. ఇన్‌స్పెక్టర్‌తోపాటు ఎస్ఐ అశోక్, హెూంగార్డు కేశవులు, కోర్టు కానిస్టేబుల్ సుధాకర్‌ను కూడా ట్రాన్స్‌ఫర్ చేస్తూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీచేశారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని జర్నలిస్టు కాలనీ చౌరస్తాలో వాహనాల తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ హెూం గార్డు పెండింగ్ చలానాలుచెక్ చేస్తున్నాడు. అక్కడికి వచ్చిన వారిలో కొన్ని వాహనాలకు ఎక్కువ మొత్తంలో చలానా పెండింగ్ ఉండడంతో వారిని వదిలిపెట్టేందుకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.





## పల్లెపోరులో కాంగ్రెస్ జోరు మూడో విడతలోనూ 2000పైచిలుకు స్థానాల్లో విజయం



**వాస్తవ తెలంగాణ న్యూస్/**రాష్ట్రంలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్? మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో ఎక్కువ చోట్ల గెలిచి ఆధిక్యాన్ని చాటారు. రాత్రి 9 గంటల వరకు కాంగ్రెస్? 2142 స్థానాల్లో గెలుపొందగా, బీఆర్?ఎస్? 1114 స్థానాల్లోనూ, బీజేపీ 228 స్థానాల్లోనూ, ఇతరులు 471 స్థానాల్లో లీడింగ్?లో ఉన్నారు. మొదటి, రెండో విడతల్లాగే మూడు విడతలోనూ కాంగ్రెస్? పార్టీ 2000 పైచిలుకు సర్పంచి స్థానాల్లో గెలుపు జెండా ఎగురవేసింది.ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, హనుమకొండ, మహబూబాబాద్?, మంచిర్యాల, జయశంకర్? భూపాలపల్లి, మహబూబ్?నగర్?, నల్గొండ, నాగర్? కర్నూల్?, పెద్దపల్లి, నిజామాబాద్?, సంగారెడ్డి, వికారాబాద్?, సూర్యాపేట, ఖమ్మం, యాదాద్రి భువనగిరి. రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్? మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్? వెలువడింది. అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు చేయలేదు. 394 పదవులు ఏకగ్రీవం అయ్యాయి. రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు పోలింగ్? జరిగింది. ఫలితాలు ఒక్కొక్కటిగా వెల్లడవుతున్నాయి.గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడోదశలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గుండ్లరేవు గ్రామానికి జరిగిన సర్పంచి ఎన్నికల్లో భూక్యా చంద్రబాబు, బానోత్? జగన్నాథం అలియాస్? జగన్? పోటీ పడ్డారు. ఇద్దరూ కాంగ్రెస్?లోని ఇరు వర్గీయుల మద్దతుతో బరిలో దిగారు. వీరి పేర్ల కారణంగా పోటీతోపాటు ప్రచారం కూడా ఆసక్తిని రేపింది. ఇవాళ జరిగిన పోలింగ్?లో భూక్యా చంద్రబాబు విజయం సాధించారు. దీంతో జగన్?పై చంద్రబాబు విజయం అంటూ చర్చ సోషల్ మీడియాలో వైరల్? అవుతుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూలూరుపాడు మండలం గుండ్లరేవులో జగన్?పై చంద్రబాబు గెలుపొందారు. గుండ్లరేవు సర్పంచ్?గా చంద్రబాబు(కాంగ్రెస్?) గెలిచారు. జగన్?(బీఆర్?ఎస్?) ఓటమి పాలయ్యారు.

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తమ్మలోనిగూడెం పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన దెంది రాంరెడ్డి (కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి) వారి వంశంలో మూడో తరం సర్పంచి. మొదట చింతపట్ల గ్రామపంచాయతీ తమ్మలోనిగూడెం అనుబంధ గ్రామంగా ఉండేది. చింతపట్లకు 1959లో మొదటిసారి సర్పంచి ఎన్నికలు జరిగాయి. అప్పుడు దెంది రాంనాథ్‌రెడ్డి మొదటి సర్పంచిగా గెలిచారు. తర్వాతస వరుసగా మూడుసార్లు సర్పంచిగా సేవలు అందించారు. తర్వాత ఆయన కుమారుడు దెంది పర్వత్‌రెడ్డి ఐదేళ్లు చింతపట్ల సర్పంచిగా ఉన్నారు. విభజన తరువాత తమ్మలోనిగూడెం పంచాయతీ ఏర్పడింది. మూడో తరం నుంచి దెంది రాంరెడ్డి (రాంనాథ్‌రెడ్డి మనవడు) 489 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

ఒక్క ఓటుతో సర్పంచి అభ్యర్థికి విజయం వరించింది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం బానాపూర్ సర్పంచి పదవికి కాంగ్రెస్ మద్దతుదారుగా పుప్పాల అనిల్, భారాస మద్దతుదారుగా పుప్పాల శంకర్ పోటీ చేశారు. 526 ఓట్లకు గానూ 496 ఓట్లు పోలయ్యాయి. 13 ఓట్లు చెల్లకుండా పోగా, నోటాకు 2 ఓట్లు పడ్డాయి. అనిల్‌కు 241 ఓట్లు రాగా.. శంకర్‌కు 240 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో గెలుపు ఖరారైంది. రీకౌంటింగ్ చేసినా ఫలితం మారలేదు.మూడో విడత ఎన్నికలు : రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో 8,566 గ్రామాల్లో ఎన్నికలు పూర్తికాగా, మూడో విడతలో 182 మండలాల్లోని 4,159 పంచాయతీలు, 36,452 వార్డుల్లో అభ్యర్థులు బరిలో నిలిచారు. 11 పంచాయతీలు, 116 వార్డుల్లో నామినేషన్లు అనేవి దాఖలు కాలేదు. మరో 2 పంచాయతీలు, 18 వార్డుల్లో కోర్టు స్టే వల్ల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. మిగతా వాటిలో 394 మంది సర్పంచ్‌లుగా, 7 వేల 908 మంది వార్డు మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## 24 గంటల్లో వారికి వివరాలు ఇవ్వండి - జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై తీర్పు రిజర్వ్

**వాస్తవ తెలంగాణ న్యూస్/** జీహెచ్?ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై హైకోర్టు విచారణను ముగించింది. విభజనను సవాల్? చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసింది. డివిజన్ల వారీగా జనాభా వివరాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. డివిజన్ల విభజనపై అధికారిక మ్యాప్? కూడా ఇవ్వాలని సూచించింది. 24 గంటల్లోగా పిటిషనర్లకు వివరాలు ఇవ్వాలని జీహెచ్?ఎంసీకి ఆదేశాలిచ్చింది. ఈ వివరాలు ఇచ్చాక రెండు రోజుల్లోపు పిటిషనర్లు అభ్యంతరాలను తెలపాలని హైకోర్టు ఆదేశించింది. జీహెచ్?ఎంసీ డివిజన్ల పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వ్? చేసింది.జీహెచ్?ఎంసీ డివిజన్ల పునర్విభజనలో నిబంధనలు పాటించలేదంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భౌగోళిక అంశాలు పరిగణనలోకి తీసుకోలేదని, ఒక డివిజన్? మరో డివిజన్? మధ్య జనాభాలో తేడా 10 శాతం కంటే ఎక్కువ ఉండొద్దని చట్టం చెబుతున్నా అధికారులు పట్టించుకోలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పునర్విభజనకి చెందిన మ్యాపులను సైతం పబ్లిక్? డొమైన్?లో పెట్టలేదని వాదించారు. లంగర్?హౌజ్?తో పాటు శాలిబండ డివిజన్? పునర్విభజనపై జస్టిస్? విజయ్? సేన్? రెడ్డి విచారణ చేపట్టారు.

హడావిడిగా డివిజన్ల పునర్విభజన చేశారని అందులో శాస్త్రీయత లోపించిందని పిటిషనర్? పేర్కొన్నారు. మేయర్?, కార్పొరేటర్లకి డివిజన్ల పునర్విభజనపై కనీస సమాచారం లేదన్నారు. కొత్త డివిజన్లకు సంబంధించిన జనాభా వివరాలను జీహెచ్?ఎంసీ అధికారులు రహస్యంగా ఉంచుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జీహెచ్?ఎంసీ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్? జనరల్? సుదర్శన్? రెడ్డి పాలనా సౌలభ్యం కోసమే పరిధి పెంచారని వాదించారు.

జనాభా, మ్యాప్? వంటి విషయాలపై కార్పొరేటర్లకు సమాచారం ఇచ్చినట్లు అడ్వకేట్? జనరల్? పేర్కొన్నారు. పాలనాపరమైన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పబ్లిక్? డొమైన్?లో పెట్టలేదన్నారు. ఆ సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి మ్యాప్?, జనాభా వివరాలను పిటిషనర్లకి ఇవ్వకపోతే ఎక్కడి నుంచి సమాచారం సేకరిస్తామని ఏజీని ప్రశ్నించారు. డివిజన్ల పునర్విభజనపై ఇప్పటికే 3వేలకు పైగా అభ్యంతరాలు వచ్చాయని అవన్నీ ఒకే తరహాలో ఉన్నాయని ఏజీ తెలిపారు. ఆ విషయంపై పిటిషనర్లు ఇప్పటికే ఫిర్యాదు చేశారని వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.జీహెచ్?ఎంసీ సర్వసభ్య సమావేశంలో విలీనంపై : జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన శాస్త్రీయంగా జరపాలని మంగళవారం కాంగ్రెస్ కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో తమ అభిప్రాయాలను తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్

విజయలక్ష్మి అధ్యక్షతన జీహెచ్?ఎంసీ ప్రత్యేక కౌన్సిల్? సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీలిమిటేషన్? ప్రిలిమినరీ నోటిఫికేషన్?ను అధికారులు సభలో ప్రవేశపెట్టారు. డివిజన్ల విభజన ఏ ప్రాతిపదికన చేశారో తెలియట్లేదని అసహనం వ్యక్తం చేశారు. వార్డుల పునర్విభజనపై తమకు ఎలాంటి సమాచారం లేదని సభ్యులు వాపోయారు. గతంలో కూడా ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. విలీనం శాస్త్రీయంగా జరిగిందా? లేదా? అనే ఆవేదన అందరిలోనూ ఉందన్నారు. అభ్యంతరాల స్వీకరణకు ఈనెల 17న(ఇవాళే) చివరి తేదీగా ప్రకటించడం సరికాదని, సమయం పెంచాలన్నారు. వార్డుల విభజనపై నగర మేయర్?కు కూడా తెలియదని వాపోయారు. జీహెచ్?ఎంసీ కౌన్సిల్?లో ఒక్కో పార్టీ విభిన్నంగా స్పందించాయి.

# నాగారం లో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలి బీజేపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి వార్డు పునర్విభజన లో బాగంగా నాగారం మున్సిపాలిటీ నీ రెండు డివిజన్‌లుగా (రాంపల్లిని కేంద్రంగా ఒక డివిజన్‌గా) చేయాలని కోరుతూ,నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, అఖిలపక్ష సమావేశం నిర్వహించకుండా జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజన చేపట్టడాన్ని పూర్తి స్థాయిలో బీజేపీ పార్టీ వ్యతిరేకిస్తుందని తెలిపారు.శివారు మున్సిపాలిటీలలో ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, అలాంటి ప్రాంతాలను నేరుగా కార్పొరేషన్‌లో కలపడం అక్కడి ప్రజలకు తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత జీవనం సాగిస్తున్న ప్రజలకు రైతు బంధు వంటి పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మరో వక్త జిల్లా ఉపాధ్యక్షులు గణపురం శ్యామసుందర్ శర్మ గారు మాట్లాడుతూ, నాగారం డివిజన్‌ను తప్పనిసరిగా రెండుగా విభజించి, రాంపల్లిని కేంద్రంగా ఒక డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాగారం డివిజన్‌లో ఓట్ల సంఖ్య 70,000కు పైగా ఉండటంతో అధికారులకు కానీ, ప్రజా ప్రతినిధులకు కానీ, ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా కష్టతరంగా మారుతుందని తెలిపారు. కావున రాంపల్లిని కేంద్రంగా ఒక డివిజన్ ఏర్పాటు చేస్తే పాలన మరింత సులభంగా, సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మునిగంటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధవరం లక్ష్మి, మాజీ సర్పంచ్ మునిగంటి జ్యోతి, మాజీ ఎంపిటీసీ తరిగొప్పుల బలరాం, సీనియర్ నాయకులు రామారం బాలేష్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, జమ్మల్ల శంకర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్, తాటికొండ రవి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, వల్లాల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజ్ యాదవ్, రామరం గిరి గౌడ్, కోశాధికారి శైలజ, సోషల్ మీడియా సుంకరి విజయ్, సీనియర్ నాయకులు జూపల్లి నరేష్, మాధవరావు, ముద్రగణం శ్రీనివాస్ యాదవ్, సంతోషి, మున్సిపల్ కార్యవర్గ సభ్యులు గవాస్కర్, కపిల్ తివారి, కపర్ది, రమాదేవి, వెంకట్






చారి, కొండేటి రాజశేఖర్ రెడ్డి, ఎలసాని నవీన్ యాదవ్, కర్నె శ్రీనాథ్, మధు గౌడ్, కొండేటి లక్ష్మణ్ రెడ్డి, నెల్లుట్ల బాలరాజ్, శ్రీకాంత్ యాదవ్, శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు బిఆర్ఎస్ రమేష్ గౌడ్ కి సర్పంచ్ గా పట్టం కట్టినా రాయరం ప్రజలు

**- ఈ గెలుపు శ్రీశైలం, గణేష్ యాదవ్ యువతా కు అంకితం.**
**- గోరా ఓటమీ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ.**
**ప్రక్షాళనలో కాంగ్రెస్ పార్టీ కమిటీ.**



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బుడిదా రమేష్ గౌడ్ ఘన విజయం సాధించారు. కుకునూరుపల్లి



మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాగం వెంకటేష్‌పై 302 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అలాగే మొత్తం 8 వార్డులకు గానూ 8కి 8 స్థానాలను కైవసం చేసుకుని భారీ విజయాన్ని రాయవరం ప్రజలు సొంతం చేసుకున్నారు. రాయవరం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ గణేష్, తాజా మాజీ సర్పంచ్ పావని కనకరాజు మద్దతు,వ్యూహాలు,ఇదివరకు చేసినా సేవా కార్యక్రమాలు, యువతా నిర్విరామ పట్టుదలతో హెూరా హెూరీ గా సాగినా ప్రచారం లో తిరుగులేని., చరిత్రా తిరగా రాసేలా విజయాన్ని కైవసం చేసుకొన్నారు. ఈ ఫలితాలతో గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. రాయవరం లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పనితీరు పై తీవ్ర అసంతృప్తి తో ఓటమికి కారణమని,. కాంగ్రెస్ పార్టీ నుండి గ్రామ అధ్యక్షుడు నామినేషన్ వేయడం తో గ్రామ ప్రజలను అయోమయనికి గురిచేయడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమికి కారణం అని ప్రజలు భావిస్తున్నారు. ఈ ఓటమిపై కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన తో కాంగ్రెస్ పార్టీ నీ అభివృద్ధి దిశగా, రాబోవు ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికల్లో విజయం దిశగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆలోచన లో ఉన్నట్టుగా ప్రజల్లో వినబడుతుంది. రాయవరం గ్రామంలో నేటి సర్పంచ్ గెలుపుతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది అని గ్రామ యువత, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : సర్పంచ్ నూకల రాము యాదవ్.

**- గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు**
**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
తనను ఆదరించి గెలిపించిన కొండాపూర్ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను, మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో రసవత్తరంగా సాగిన ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థి పై ఘన విజయం సాధించారు, తనపై గ్రామ ప్రజలు పెట్టిన నమ్మకానికి అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కొండాపూర్ గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కొండాపూర్ గ్రామ ప్రజలు నన్ను సర్పంచ్ గా భారీ మెజారిటీతో నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు, గ్రామస్తులు తనపై నమ్మకంతో గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తద్వారా గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను అందరి సహాయ సహకారాలతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు, గ్రామంలో వితంతు, వృద్ధాప్య పెన్షన్లు, ప్రజలు తనపై చూపిన ప్రేమాభిమానలు ఎన్నటికీ మర్చిపోలేనని అందుకు తగ్గట్టుగా పనిచేసి వారి మన్ననలు పొందుతానని పేర్కొన్నారు, ముఖ్యంగా గ్రామంలో పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం, వీధి స్తంభాల




ఏర్పాటు, స్ట్రీట్ లైట్లు, నీటి సదుపాయం, గ్రామమంతా తిరుగుతూ ప్రజలందరితో మాట్లాడుతూ నెలకొన్న సమస్యలను



తెలుసుకుంటు నిత్యం ప్రజల మధ్యలో ఉండి గ్రామ సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు.గెలిపించిన ప్రజల కోసం నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు.తన గెలుపుకు సహకరించిన మిత్రులకు, గ్రామస్తులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

# సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూల ంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.ముగిసిన పంచాయతీ ఎన్నికలు. .బుధవారం)తో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. బుధవారం




మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉండనుంది. సాయంత్రానికి ఫలితాలు రానున్నాయి. డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన ఐ (విజేత పేరు)ఐఅను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధే యత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

# ఓటమి భయం ఆత్మహత్యకు యత్నించిన సర్పంచ్ అభ్యర్థి

**ఆసిఫాబాద్:** తెలంగాణ పంచాయతీ ఎన్నికలు తుది దశకు చేరుకున్నాయి. (బుధవారం) మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైంది. జనం పెద్ద ఎత్తున పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ ఉన్నారు. మూడవ దశలో భాగంగా 182 మండలాల్లోని 4,159 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు



జరగాల్సి ఉంది. అయితే వీటిలో 394 సర్పంచి స్థానాలు, 7,908 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరుగుతోంది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఓటమి భయంతో ఆత్మహత్యాయత్నంఈ సారి పంచాయతీ ఎన్నికల్లో డబ్బుల వరద పారింది. గెలుపు దక్కించుకోవటం కోసం సర్పంచ్ అభ్యర్థులు పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేశారు. మందు, ముక్క, డబ్బులతో ఓటర్లను ముంచెత్తారు. అయితే, డబ్బులు పంచలేకపోయిన వారు ఓటమి భయంతో అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే కొమురంభీం ఆసిఫాబాద్ లో విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. కాగజ్ నగర్ మండలం రాస్పెల్లికి చెందిన సర్పంచ్ అభ్యర్థి బొమ్మెల్ల రాజయ్య అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. డబ్బులు లేకపోవడంతో ఓటమి పాలవుతానన్న భయంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని కుటుంబసభ్యులు చెబుతున్నారు. రాజయ్య ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# పల్లెపోరులో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పలు చోట్ల ఘర్షణలు

**ఖమ్మం జిల్లా :** తెలంగాణ పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణలు జరిగాయి. ఖమ్మం జిల్లా టేకులపల్లి మండలం బద్దుతండాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఓ వ్యక్తి తొలుత గుర్తింపు కార్డ్? లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. ఓటు వేసేందుకు అధికారులు నిరాకరించడంతో వెనుదిరిగాడు. ఆ తరువాత గుర్తింపు కార్డుతో మరో సారి అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో గమనించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్యా గంగారావు సదరు వ్యక్తి దొంగ ఓటు వేస్తున్నాడని ఆరోపించాడు. ఆగ్రహానికి గురై అతడిపై చేయిచేసుకున్నాడు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. టేకులపల్లి సీఐ బత్తుల సత్య నారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు : నల్గొండ జిల్లా డిండి మండలం శాంతిగూడెంలోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరికి గాయం అయింది. అతడిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితిని అదుపులోకి తీసుకు



వచ్చారు.సర్పంచ్ అభ్యర్థి వద్ద నగదు స్వాధీనం : కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్‌లో సర్పంచ్ అభ్యర్థి వద్ద పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలింగ్ కేంద్రం దగ్గరలో జనం గుమిగూడి ఉండటంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. సర్పంచ్ అభ్యర్థి వద్ద రూ.28,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్–కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ : పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరిగి మండలం మాదారంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాములు పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. అదే టైంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు, రాములుకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో కాంగ్రెస్ మద్దతుదారులు ఆయనపై దాడికి పాల్పడ్డారు. గాయపడిన రాములును పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.ఆసుపత్రిలో రాములును మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ ఘటనపై ఉన్నత అధికారులు నిష్పాక్షికంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ స్నేహ మెహరా మాదారం గ్రామానికి బయలుదేరి వెళ్లారు.పోలీసులతో వాగ్వాదం : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దర్శించర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పోలింగ్ బూత్ వద్ద ప్రచారం నిర్వహిస్తున్నారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు. నేరేడుచర్ల మండలం ఎల్బీ నగర్ పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం నిర్వహిస్తున్నారని ఇరు పార్టీల నేతలు వాగ్వాదానికి దిగారు.

# కేపీహెచ్‌బీ పరిధిలో ర్యాగింగ్ భూతానికి ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్ :** నగరంలోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతుంది. కళాశాలలో ర్యాగింగ్ భరించలేక ఇగ్నైట్ జూనియర్ కళాశా లలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న శ్రీకేతన్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించ డం



వెనుకు అను మానాలు రేకెత్తుతు న్నాయి . మృతుడి తండ్రి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది జరిగిన ఘటనను చెప్పగానే కళాశాలకు బయలు దేరామని, తాము కళాశాలకు చేరకుండానే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి ఎందుకు తరలించారని ప్రశ్నించారు. తన కుమారుడు ఆరు అడుగుల ఎత్తు ఉంటాడని కిటికీకి ఉరివేసుకుని ఎలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుమనం వ్యక్తం చేశారు.కళాశాలలో కుమారుడిని చేర్చినపుడు కేవలం 120 మంది మాత్రమే ఉన్నారని, సీనియర్స్ లేరని యాజమాన్యం చెప్పిందని అన్నారు. సీనియర్స్‌తో లేదా సహచరుల ర్యాగింగ్‌తో వేధింపులకు గురై చనిపోయాడో తేల్చాలని, తన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ వద్ద విద్యార్థి కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా

**మహబూబ్ నగర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధీమాను వ్యక్తం చేశారు. బుధవారం మహబూబ్ నగర్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్ నగర్, హన్వాడ మండల బీఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపిందని ఆరోపించారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలన్నారు. ఆ నిధులను ఆపే హక్కు ఎమ్మెల్యే, నాయకుడికిని లేదని చెప్పారు. సర్పంచ్ లకు సహాయం చేసేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.రైతులు యూరియా కోసం చెప్పులను లైన్లలో పెట్టడం వల్ల ప్రభుత్వం పరువు పోతుందని



ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.గ్రామాల్లో పార్టీ బలంగా ఉంది : ఆల వెంకటేశ్వర్ రెడ్డిరానున్న ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పార్టీకి పట్టుకొమ్మలైన నాయకులు, కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటదని వెల్లడించారు. పాలమూరు ప్రాజెక్ట్ కోసం కేసీఆర్ సమావేశం పెట్టి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పార్టీ హన్వాడ మండల అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రహమాన్ సీనియర్ నాయకులు కొండ లక్ష్మయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, అల్లావుద్దీన్, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 17 :** మున్సిపల్ కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్ లోని టి సి వి ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ కార్మికులు, ఆయా విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన



కమిషనర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో 186 మంది పారిశుధ్య కార్మికులు నిత్యం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే కార్మికుల ఆరోగ్య భద్రతకుగాను ఈఎస్ఐ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా ఈఎస్ఐ హాస్పిటల్ తో పాటు ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నగదు రహిత సేవలు పొందవచ్చన్నారు. ఈ సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కార్మికుల ఆర్థిక భద్రత నిమిత్తం పీఎఫ్ సౌకర్యం సైతం అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్మికులు స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా పారిశుధ్య చెత్త సేకరణ విధుల్లో మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో అధికారులతో పాటు కార్మికుల పాత్ర చాలా కీలకమన్నారు. ఇంటి పన్నులు 100కు 100 శాతం వసూలు చేస్తేనే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సుందర మున్సిపాలిటీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్మికులు, అధికారులు సమన్వయంతో మెలిగి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు శ్రీధర్ రెడ్డి, ఉమా, శ్రీనివాస్, కిరణ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, అకౌంట్స్ విభాగానికి సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేస్తాం

**హైదరాబాద్ :** ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మండిపడ్డారు. ట్రిబ్యునల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించడంలో స్పీకర్ విఫలమయ్యాడని విమర్శించారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటును తిరస్కరిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ తీర్పు వెలువరించిన అనంతరం.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి కేపీ వివేకానంద మాట్లాడారు. ఫిరాయింపు లను అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి బాహాటంగా సమర్థించుకు న్నారని గుర్తుచేశారు. సీఎం సమర్థింపులకు అనుగుణంగా స్పీకర్ తీర్పునిచ్చారని మండిపడ్డారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేపీ వివేకానంద అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు బాహాటంగానే కాంగ్రెస్‌లో ఉన్నారని తెలిపారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం పనిచేశారని చెప్పారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఫిరాయించిన ఎమ్మెల్యేల ఫొటోలు ఉన్నాయని తెలిపారు. స్పీకర్ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనే ఇవాళ తీర్పు ఇచ్చారని కేపీ వివేకానంద తెలిపారు. మిగతా ఐదుగురు




ఎమ్మెల్యేలపై అడిగితే స్పీకర్ నుంచి సమాధానం లేదని అన్నారు. న్యూఇయర్ వేడుకలు ఎక్కడ జరుపుకుంటారో నిర్ణయించుకోండి అని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించడంతో స్పీకర్ ఈ తీర్పును వెలువరించారని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణను పొడిగిస్తే చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించిందని గుర్తుచేశారు. స్పీకర్ నోటీసులకు కడియం శ్రీహరి, దానం నాగేందర్ నుంచి ఎలాంటి జవాబు రాలేదని అన్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అసెంబ్లీ రూల్స్ బుక్ ప్రకారం జడ్జిమెంట్ కాపీ తమకు ఇవ్వాలని కేపీ వివేకానంద డిమాండ్ చేశారు. స్పీకర్ జడ్జిమెంట్ కాపీని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారని తెలిపారు. కానీ జడ్జిమెంట్ తయారైందా లేదా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. సుప్రీంకోర్టు గడువు రేపటితో ముగుస్తుందని తీర్పు ఇచ్చినట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో ఉన్నామంటున్నా రని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఆ 10 మంది బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ 10 మంది ఎమ్మెల్యేలు ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లో తిరుగుతారని నిలదీశారు. మా పోరాటం ఫలితంగానే స్పీకర్ ఈ తీర్పు ఇచ్చారని అన్నారు. తెలంగాణ స్పీకర్ కార్యాల యం సుప్రీంకోర్టులో పరువు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

**ఉప్పల్ డిసెంబర్ 17 :** ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లలో దశలవారీగా అభివ ృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివ ృద్ధి పనులలో భాగంగా బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ.కోటీ 20 లక్షల వ్యయంతో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఓల్డ్ మల్లాపూర్‌లో 50 లక్షలు, బాబానగర్,



గోకుల్‌నగర్ కాలనీలలో 70 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఎక్కడైన పెండింగ్ పనులు ఉన్నెట్లైతే తన ద ృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీవాసులకు సూచించారు. అభివ ృద్ధి పనులలో నాణ్యత లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి క ృష?, రాపోలు రాపోలు సతీస్, నెమలి రవి, పీఆర్. ప్రవీణ్, జలగం శ్రీనివాస్, నాగారం బాబు మాదిగ, దుర్గయ్య, పీరూనాయక్, ఉస్మాన్, కర్రె శంకర్, మసూద్, ఆహ్మద్, మెండ రఘు, రమణ, శంకర్‌రెడ్డి, హనుమాండ్ల విజయ్, సానల రవి, వెంకట్, భాస్కర్, రమేష్‌నాయక్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఐడీపీఎల్ భూములపై తెలంగాణ సర్కార్ యుద్ధం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న బాలానగర్ ఐడీపీఎల్ భూములు ఇప్పుడు రాజకీయ మరియు న్యాయ పోరాటానికి కేంద్ర బిందువుగా మారాయి. వందల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందన్న ఆందోళనల నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన వ్యూహానికి పదును పెట్టింది.వివాదానికి ప్రధాన కారణం ఏమిటి?1960వ దశకంలో డ్రగ్ తయారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఐడీపీఎల్‌కు అప్పగించిన 902 ఎకరాల భూమి ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 2003లో కంపెనీ కార్యకలాపాలు నిలిచిపోయినప్పటి నుండి ఈ భూమి నిరుపయోగంగా ఉంది.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితల మధ్య ఈ భూములపై జరిగిన పరస్పర ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. విలువైన ఈ భూములపై కబ్జాదారుల కన్ను పడిందని, వేల కోట్ల ఆస్తి అన్యాక్రాంతం అవుతోందని ప్రభుత్వం గుర్తించింది.రాష్ట్ర ప్రభుత్వ వ్యూహం: కి కీలక ఆదేశాలు భూములను తిరిగి తన స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్




కార్పొరేషన్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది902 ఎకరాల భూమిని తిరిగి తీసుకునేందుకు హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. గతంలో బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ ( ఇచ్చిన స్టే ఉత్తర్వులను సవాలు చేయాలని నిర?యించింది.కేంద్రం వర్సెస్ రాష్ట్రం: వరి వాదన వారిదేఈ భూముల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలు వేర్వేరుగా ఉండటం వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తోంది. న్యాయ పరమైన చిక్కులు2003లో ఐడీపీఎల్ మూత పడిన తర్వాత, ఆ భూమిని స్వాధీనం చేసుకు నేందుకు అధికారులు ప్రయత్నించగా.. బీఐఎఫ్ ఆర్ అడ్డుకుంది. అప్పట్లో కలెక్టర్ ఇచ్చిన ఆదే శాలపై స్టే విధించడంతో ప్రక్రియ స్తంభిం చిపోయింది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న న్యాయ సలహాల ప్రకారం, ఈ స్టే ఎత్తేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేయనున్నారు. వందల ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి కాపాడి, దాని ద్వారా ఆదాయాన్ని సమకూర్చు కోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ వ్యవహారం ఇప్పుడు కేవలం భూ వివాదం మాత్రమే కాదు, కేంద్ర–రాష్ట్రాల మధ్య హక్కుల పోరాటంగా మారింది. హైకోర్టు ఈ పిటిషన్‌ను ఎలా స్వీకరిస్తుంది? తదుపరి విచారణలో ఎలాంటి మలుపులు చోటు చేసుకుంటాయి? అన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

## జగన్ హిందువులకు క్షమాపణ చెప్పాల్సిందే



**విశాఖపట్నం, డిసెంబర్ 17:** తిరుమల పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అని జగన్ వ్యాఖ్యలు చేయడం దారుణమని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తక్షణమే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పరకామణి కేసును హైకోర్టు సీరియస్‌గా తీసుకుందన్నారు. హిందూ దేవాలయాలపై జగన్‌కు ఎందుకు ఇంత ద్వేషమని ప్రశ్నించారు. లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేయించినట్లు డ్రామా ఆడారని ఆరోపించారు. గత టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కనుసనల్లో ఈ వ్యవహారం జరిగిందని సంచలన కామెంట్స్ చేశారు.ఒక సాధారణ ఉద్యోగి రూ.14.40 కోట్లు ఎలా ఇచ్చారని నిలదీశారు. ఒక సాధారణ ఉద్యోగి రవికుమార్ 14.40 కోట్లు ఇచ్చారంటే అవినీతి ఎంత మొత్తంలో జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. జగన్‌కు హిందువులు ఓట్లు వేయలేదా అని అడిగారు. పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తిని జగన్మోహన్ రెడ్డి వెనకేసుకొచ్చారని మండిపడ్డారు. తిరుమలలో జరిగిన బ్రహ్మోత్సవాలకు జగన్ ఏనాడు సతీసమేతంగా హాజరు కాలేదని తెలిపారు.జగన్‌మోహన్ రెడ్డి తిరుమల డిక్లరేషన్‌పై ఏనాడు సంతకం పెట్టలేదని అన్నారు. జగన్‌కు హిందువులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి పక్కన పెట్టినా కూడా.. జగన్‌కు బుద్ధి రావడం లేదన్నారు. హిందూ మతంపై దాడి చేయడమే జగన్ పనిగా పెట్టుకున్నారని స్వామి శ్రీనివాసానంద సరస్వతి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం పవన్ కీలక సూచనలు

**అమరావతి, డిసెంబర్ 17:** రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని.. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారు.గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.కలెక్టర్ల కాన్ఫరెన్స్.. డేటా డ్రైవెన్ గవర్నెన్స్‌పై సీఎం ఫోకస్అధ్యక్షతన సచివాలయంలో (బుధవారం) 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, సంక్షేమం అజెండాగా రెండు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్



జరుగనుంది. జీఎస్డీపీ లక్ష్యాలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు, సుస్థిరాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించనున్నారు. కేంద్ర నిధులను వివిధ ప్రభుత్వ శాఖలు ఏ విధంగా వినియోగించారు... యూసీలను ఏ మేరకు జారీ చేశాయనే అంశాలపై సమీక్ష జరుపనున్నారు.సూపర్ సిక్స్ పథకాల అమలు, ఇ-ఆఫీస్, డేటా డ్రైవెన్ గవర్నెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సీఎం సమీక్ష చేయనున్నారు. క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్లు చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నారు ముఖ్యమంత్రి. ఇక ఈ కలెక్టర్ల సదస్సులో సీఎస్ కె.విజయానంద్ ప్రారంభోపన్యాసం చేశారు. పాలనా సమీక్షకు కలెక్టర్ల సదస్సు కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. మొంథా సైక్లోన్ సమయంలో వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్లందరికీ అభినందనలు తెలియజేశారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక లక్ష్యాలు, జిల్లాల అభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, ప్రజల్లో సంతృప్త స్థాయి వంటి అంశాలపై చర్చించుకుందామన్నారు. ఆరు జిల్లాల కలెక్టర్లు తాము అవలంభించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ప్రెజెంట్ చేయబోతున్నారని చెప్పారు. రహదారి భద్రతపై కూడా అంతా దృష్టి పెట్టాల్సి ఉందని. ఈ అంశంపైనా సమావేశాల్లో విస్తృతంగా చర్చించాల్సి ఉందని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు హాజరయ్యారు.

## అవి ప్రభుత్వ కాలేజీలే మెడికల్ కళాశాలలపై సీఎం చంద్రబాబు స్పష్టత

**అమరావతి, డిసెంబర్ 17:** పీపీపీ పద్ధతిన మెడికల్ కాలేజీల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టతనిచ్చారు. కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయని స్పష్టం చేశారు. వైద్య కళాశాలలు ప్రైవేటుపరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా.. అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని క్లారిటీ ఇచ్చారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని తెలిపారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లో అందుతాయని.. సీట్లు కూడా పెరిగాయని చెప్పుకొచ్చారు.రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని మండిపడ్డారు. ఆ డబ్బు ఉంటే రెండు మెడికల్ కాలేజీలను నిర్మించే వాళ్లమన్నారు. రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు ఓ వైట్ ఎలిఫెంట్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని తెలిపారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని.. వాస్తవాలన్నీ ప్రజలకు తెలియాలని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... కానీ అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని ప్రశ్నించా రు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని.. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తుచేశారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చారని.. 13-14 శాతంతో అప్పులు తీసుకువచ్చి సమస్య సృష్టించారని విమర్శించారు. అనాలోచిత



ధోరణితో ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యయం భారీగా చేశారని తెలిపారు. ఇప్పుడు అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని.. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులను రీ-షెడ్యూలింగ్ చేస్తున్నామని సీఎం వెల్లడించారు.ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలి. జిల్లాల కలెక్టర్ల సదస్సులో మొక్కుబడి చర్చలు కాకుండా అర్థవంతమైన సమీక్ష, చర్చలు జరగాలని సీఎం అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని.. నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగమవ్వాలని సూచించారు. ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని తెలిపారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు కలెక్టర్ల సదస్సులో చర్చిస్తున్నామన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని సీం అన్నారు. వ్యవస్థలో ఉండే లోపాలను గుర్తించి వాటిని వినియోగించి పని నుంచి తప్పించుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందని. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారని మండిపడ్డారు.కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు ఇవ్వడంపై.ఫిర్యాదులన్నీ పరిష్కారం కావాలని.. డేటా డ్రైవెన్ గవర్నెన్సు ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నామని... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లోటు పాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం తెలిపారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని అడిగారని.. ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే. తన శాఖకు సమాచారం పంపి అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ.3.90 కోట్లు మంజూరు చేయించారని చెప్పుకొచ్చారు. డిప్యూటీ సీఎం వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తు న్నారని కొనియాడారు. మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని.. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలని సూచించారు. గత పాలకుల నిర్వాకం వల్ల కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ నిర్వీర్యం అయిపో యాయని. వాటిని తిరిగి ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## మాజీ ఎంపీ టీడీపీ సీనియర్ నేత ఇంట్లో విషాదం



**అమరావతి:** మాజీ ఎంపీ, టీడీపీ సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తల్లి వెంకట నరసమ్మ (99) ఈ రోజు తెల్లవారుజామున కన్నుమూశారు. వృద్ధాప్య కారణాలతో ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మాజీ ఎంపీ నివాసానికి చేరుకుని తమ సంతాపాన్ని తెలిపారు.వెంకట నరసమ్మ అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం పెద్ద అవుటుపల్లి గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, పార్టీ నేతలు, అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం తెలుపుతున్నారు.

## సొంత ఇలాకా పులివెందులలో జగన్‌కు భారీ షాక్

**కడప, డిసెంబర్ 17:** వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సాధారణ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత అనేక మంది వైసీపీ శ్రేణులు పార్టీకి రాజీనామా చేశారు. మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. పలు నియోజవర్గాల్లో వైసీపీకి చెందిన కీలక వ్యక్తులు కూడా ఆ పార్టీని వీడటం జగన్‌కు గట్టి దెబ్బే అని చెప్పుకోవాలి. ఇప్పుడు సొంత ఇలాకా పులివెందులలో కూడా జగన్‌కు ఆ పార్టీ శ్రేణులు బిగ్ షాక్ ఇచ్చారు. జగన్ రాజకీయ కంచుకోట పులివెందులను టీడీపీ బద్దలు కొడుతోంది. జగన్ అనచురుడు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఇటీవల కాలంలో పులివెందుల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు పెరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా పులివెందుల



నియోజకవర్గంలోని వేంపల్లిలో వైసీపీ నేత, జగన్ రెడ్డి అనుచరుడు చంద్రశేఖర్ రెడ్డి అలియాస్ దిల్ మాంగే టీడీపీలో చేరారు. వందలాది మంది వైసీపీ కార్యకర్తలతో కలిసి చంద్రశ ేఖర్ రెడ్డి టీడీపీలో చేరారు. టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి సమక్షం లో జగన్ అనుచరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వేంపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నేతలకు బీటెక్ రవి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలెట్ బ్యూరో శ్రీనివాసుల రెడ్డి, ఇతర టీడీపీ నేతలు హాజరయ్యారు.

## 112 కేజీల గంజాయి పట్టివేత ఒకరి అరెస్ట్



**కృష్ణా జిల్లా, డిసెంబర్ 17:** రాష్ట్రంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. పోలీసులు ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహించి గంజాయిని తరలించే ముఠాను అడ్డుకుని అరెస్ట్‌లు చేస్తున్నారు. తాజాగా గన్నవరంలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకుని భారీగా గంజాయిని సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే.కృష్ణా జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. గన్నవరంలోని బీబీ గూడెం అండర్ పాస్ వద్ద పోలీసులు (బుధవారం) వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి వెంటనే అడ్డుకున్నారు. దాదాపు 112 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న మహారాష్ట్ర పూణేకు చెందిన దీపక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు పూర్వాపరాలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరించారు. సాధారణ వాహన తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నామని ఎస్పీ తెలిపారు. పెనమలూరులో కూడా గంజాయి ప్యాకెట్లు పార్శిల్ చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్ వెల్లడించారు.

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా రూ. 2.5 కోట్ల చెక్‌తోపాటు ఉద్యోగం

**అమరావతి:** క్రీడారంగంలో రాణిస్తున్న యువ ప్రతిభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన యువ మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం తరపున భారీ ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం నాడు శ్రీచరణిని సత్కరించి, రూ. 2.5 కోట్ల చెక్‌ను అందజేశారు. టీమిండియా అండర్-19 మహిళల జట్టు టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీచరణి ఒకరు. ఈ ఘనత సాధించినందుకు గాను గతలో ప్రభుత్వం ఆమెకు నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. ఆ హామీని నెరవేరుస్తూ, ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేష్ ఆమెకు ఈ రివార్డును అందజేశారు.కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ




ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.మంత్రి నారా లోకేష్ ఏమన్నారంటే.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "తెలుగు అమ్మాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మన రాష్ట్రానికి గర్వకారణం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి," అని ఆకాంక్షించారు. ఈ నగదు ప్రోత్సాహకం ఆమె భవిష్యత్ శిక్షణకు, క్రీడా అవసరాలకు ఉపయోగపడు తుందని తెలిపారు.ప్రభుత్వం నుంచి ఇంతటి భారీ ప్రోత్సాహకం లభించడం పట్ల శ్రీచరణి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచినందుకు మంత్రి లోకేష్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో భారత సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మరింతగా రాణిస్తానని శ్రీచరణి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అమరావతిలోనే రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్



**అమరావతి, డిసెంబర్ 17:** గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలను రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రతి ఏటా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి మాత్రం రాజధాని అమరావతిలోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు సీఆర్డీఏ ఆఫీసు సమీపంలో 20 ఎకరాల్లో రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సీఆర్డీఏకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

## ఏపీలో ముస్లింలకు శుభవార్త చెప్పిన కూటమి ప్రభుత్వం


**విజయవాడ, డిసెంబర్ 17:** ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలకు కూటమి ప్రభుత్వ శుభవార్త చెప్పింది. వచ్చే ఏడాది (హజ్ 2026) హజ్ యాత్రకు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ నుంచి వెళ్లే హాజీలకు ఏపీ ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించనుంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ ప్రోత్సాహకం అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో విడుదల చేశారు.గతంలో హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు వంటి ఇతర మెట్రో నగరాల నుంచి మక్కాకు తరలివెళ్లేవారు. ఇప్పుడు విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఏర్పాటుతో భక్తులకు భారీ ఉపశమనం కలిగింది. ఈ సెంటర్ నుంచి వెళ్లేందుకు అదనపు ఖర్చు (రూ.68 వేల వరకు) భరించకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తోంది.ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 347 మంది అభ్యర్థులు విజయవాడ హజ్ ఎంబార్కేషన్ సెంటర్ ద్వారా నమోదు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక పర్యవేక్షణలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నారని హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా తెలిపారు.కేంద్ర ప్రభుత్వం విజయవాడను అధికారిక ఎంబార్కేషన్ పాయింట్‌గా ఆమోదించడంతో ఈ సౌకర్యం సాధ్యమైంది. గత హజ్‌లో విజయవాడను ఎంచుకున్న 72 మంది హాజీలకు కూడా లక్ష రూపాయలు అందజేశారు. ఈ నిర్ణయం ముస్లిం సోదరుల్లో ఆనందాన్ని నింపుతోంది. హజ్ యాత్రికులు విజయవాడ సెంటర్‌ను ఎక్కువగా ఎంచుకోవాలని హజ్ కమిటీ కోరుతోంది. ఇది రాష్ట్ర మైనారిటీ సంక్షేమంలో కీలక మైలురాయని బాషా చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ సిందూర్‌పై కామెంట్స్ క్షమాపణ చెప్పనన్న మహారాష్ట్ర మాజీ సీఎం


**మహారాష్ట్ర:** ఆపరేషన్ సిందూర్‌పై తను చేసిన కామెంట్స్‌తో దుమారం రేగుతుండటంపై మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ స్పందించారు. ఈ కామెంట్స్‌పై తాను క్షమాపణ చెప్పనని స్పష్టం చేశారు. తాను తప్పుగా ఏమీ మాట్లాడలేదని, కాబట్టి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు పుణెలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో చవాన్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ మొదటి రోజే భారత్ యుద్ధ విమానాలను పాక్ కూల్చేసిందని సంచలన కామెంట్స్ చేశారు. తాజాగా తన వ్యాఖ్యలను ఆయన సమర్థించుకున్నారు. తన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని తేల్చి చెప్పారు. దీంతో, బీజేపీ నేతలు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చవాన్ వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా నేరుగా సీనియర్ నేత రాహుల్ గాంధీని టార్గెట్ చేశారు. తన పార్టీ సభ్యుడి వ్యాఖ్యలను ఖండించకపోవడం రాహుల్ గాంధీ మైండ్ సెట్‌ను తెలియజేస్తోందని అన్నారు. సైన్యాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీ తీరని ఆగ్రహం వ్యక్తం చేశారు. చవాన్‌తో పాటు రాహుల్ గాంధీ కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. సైన్యాన్ని అవమానించే హక్కు ఎవరికీ లేదని టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. ఇలాంటి వ్యా?లు చేసేవారికి దేశ ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. బీజేపీ రాజ్యసభ ఎంపీ బ్రిజ్ లాల్ కూడా



తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యావత్ దేశం ఈ కామెంట్స్‌ను విన్నదని, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మరోవైపు, ఈ వివాదంపై కాంగ్రెస్ కూడా స్పందించింది. ఈ కామెంట్స్‌పై ఝూర?ండ్ నేత, లోక్‌సభ ఎంపీ సుఖ్‌దియో భగత్ స్పందించారు. 'ఆయనకు ఈ సమాచారం ఎక్కడి నుంచి వచ్చిం దో ఆయనే చెప్పాలి. మాకు సైన్యం గర్వకారణం. ఉగ్రవాదం, పాక్‌పై పోరులో ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుంది' అని అన్నారు. ఏప్రిల్ 22న కశ్మీర్‌లోని పహల్గామ్‌లో మారణహోమం సృష్టించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను తుదముట్టించేందుకు భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. పాక్ ప్రయోగించిన అనేక డ్రోన్స్, మిసైళ్లను గగనతలంలోనే భారత్ ధ్వంసం చేసింది. పాక్‌కు చెందిన పలు యుద్ధ విమానాలను కూడా కూల్చేసి

# రాష్ట్రపతిగా వాజ్‌పేయీ ప్రధానిగా అడ్వాణీ బీజేపీ ఫస్ట్ ప్లాన్ ఇదే కానీ ఆయన తిరస్కరించారెందుకు

**న్యూఢిల్లీ:** మాజీ భారత ప్రధాని, బీజేపీ దిగ్గజ నేత, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ గురించి తాజాగా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. '2002లో ఏపీజే అబ్దుల్ కలాం పేరును ఖరారు చేయడానికంటే ముందు, వాజ్‌పయీని రాష్ట్రపతిని చేయాలని, లాల్‌కృష్ణ అడ్వాణీకి ప్రధానమంత్రి బాధ్యతలు అప్ప గించాలని బీజేపీ భావించింది. అయితే ఈ ప్రతిపాదనను వాజ్‌పే యీ సున్నితంగా తిరస్కరించారు.' 1998–2004 వరకు వాజపే యీ మీడియా సలహాదారుగా పనిచేసిన అశోక్ టాండన్, ప్రభాత్ ప్రకాశణ్ రాసి రిలీజ్ చేసిన 'అటల్? సంస్మరణ' పుస్తక ంలో ఈ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి.ఎందుకు వద్దన్నారు'అప్పటికి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. కనుక వాజ్‌పేయీని రాష్ట్రపతి చేయడం సులువే. కానీ కేవలం మెజారి టీ ఉందన్న కారణంతో ఒక జననేతను రాష్ట్రపతిని చేయడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యానకి మంచిది కాదని, అది తప్పుడు సంప్రదాయానికి దారితీస్తుందని వాజ్‌పేయీ స్పష్టం చేశారు. ఇలా ఒక్క వాజ్‌పేయీ మాత్రమే చెప్పగలరు' అని ఆశోక్ టాండన్ తన పుస్తకంలో రాశారు.ఆశ్యర్యపోయిన సోని యా"రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై ఏకాభిప్రాయం కోసం వాజ్‌పేయీ కాంగ్రెస్ అగ్రనేతలైన సోనియా గాంధీ, ప్రణబ్? ముఖర్జీ, డాక్టర్ మన్మోహన్ సింగ్‌లతో సమావేశమయ్యారు. ఎన డీఏ తరఫున రాష్ట్రపతి పదవికి అబ్దుల్? కలాం పేరును ప్రతిపా దించారు. దీనితో ఒక్కసారిగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశ్చర్యానికి గురయ్యారు. "మీ ఎంపిక మమ్మల్ని నిజంగా ఆశ్చర్యపరిచింది. కలాంను వ్యతిరేకించే అవకాశం మాకు లేదు. కానీ చర్చించి నిర్ణయం చెబుతాం" అని అన్నారని అశోక్ టాండన్? తన పుస్తకంలో రాశారు.దీని తర్వాత 2002లో అప్పటికి అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్



(ఎన్‌డీఏ), కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సహా ప్రతిపక్షాల మద్దతులో అబ్దుల్ కలాం 11వ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఆయన 2007 వరకు ఆ పదవిలో కొనసాగారు.పార్లమెంట్‌పై దాడి– సోనియా ఫోన్?"2001 డిసెంబర్ 13న పార్లమెంట్?పై ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో వాజ్?పేయీ తన నివాసంలో ఉండి, తన సహచరులతో కలిసి భద్రతా బలగాల ఆపరేషన్?ను టీవీలో చూస్తున్నారు. అకస్మాత్తుగా ప్రతిపక్ష నేతగా ఉన్న సోనియా గాంధీ నేరుగా వాజ్‌పయీకి ఫోన్ చేశారు. 'మీ గురించి నాకు ఆందోళనగా ఉంది. మీరు క్షేమంగా ఉన్నారా అని అడిగారు. అప్పుడు వాజ్‌పేయీ, 'నేను క్షేమంగానే ఉన్నాను. మీరు పార్లమెంట్?లో ఉన్నారేమోనని ఆందోళన చెందాను. మీ జాగ్రత్త మీరు తీసుకోండి' అని సోనియాతో అన్నారు" అని అశోక్ టాండన్ తన పుస్తకంలో ఆనాటి సంగతులను విశదీకరించారు.అటల్–అడ్వాణీ బంధం"విధానపరమైన అంశాల్లో అటల్, అడ్వాణీల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, వారి మధ్యగల వ్యక్తిగత సంబంధాలు మాత్రం ఎప్పుడూ దెబ్బతినలేదు. అడ్వాణీ ఎప్పుడూ వాజ్‌పేయీ 'మా నాయకుడు', 'స్ఫూర్తి ప్రదాత' అని అనేవారు, మరోవైపు వాజ్‌పేయీ, అడ్వాణీని తన 'నమ్మకమైన సహచరుడు'గా పరిగణించేవారు. భారత రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయీ, లాల్‌కృష్ణ అడ్వాణీలు పరస్పరం పూర్తి సహకారంతో, సమతుల్యతతో పనిచేశారు. వారు బీజేపీని మహోన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా, పార్టీకి, ప్రభుత్వానికి ఒక కొత్త దిశానిర్దేశం చేశారు" అని అశోక్ టాండన్ పేర్కొన్నారు.కాగా, వాజ్‌పేయీ మూడు సార్లు భారత ప్రధానిగా పనిచేశారు. మొదటిసారి 1996 మే 16 నుంచి జున్? 1 వరకు (13 రోజులు) మాత్రమే ఆయన పీఎంగా ఉన్నారు. రెండోసారి 1998 మార్చి 16 నుంచి 1999 ఏప్రిల్ 26 వరకు (సుమారుగా 13 నెలలు) ప్రధానిగా పనిచేశారు. మూడోసారి 1999–2004 వరకు పూర్తిగా 5ఏళ్ల ప్రధానిగా సేవలు అందించారు. 2018 ఆగస్టు 18న ఆయన పరమపదించారు.ఎల్‌ఽ అడ్వాణీ జన్‌సంఘ్‌లో చేరి, ఆర్‌ఎస్‌ఎస్‌లో చ్చాలా యాక్టివ్‌గా పనిచేశారు. 1980–96 మధ్య రామమందిర్? ఉద్యమాన్ని ఉద్ధృతంగా నడిపి, బీజేపీ దేశం నలుమూలలా వ్యాపించేలా చేశారు. ఆయన 1998–2004 మధ్య వాజ్?పేయీ ప్రభుత్వంలో కేంద్ర హోం మంత్రిగా పనిచేశారు. 2002–2004 మధ్య డిప్యూటీ ప్రైమ్? మినిస్టర్?గా సేవలు అందించారు. 2009లో బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. కానీ ఆనాటి ఎన్నికల్లో బీజేపీ ఓటమి చవిచూడడంతో ఆయన పీఎం కాలేకపోయారు. 2019 ఆయన యాక్టివ్ పాలిటిక్స్ నుంచి రిటైర్?మెంట్ ప్రకటించారు. 2024లో ఆయనను భారతరత్న పురస్కారం వరించింది.

# ఈశాన్య రాష్ట్రాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు బంగ్లా హైకమిషనర్‌కు భారత్ సమన్లు

**న్యూఢిల్లీ:** ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్సీపీ) నాయకుడు హస్నాత్ అబ్దుల్లా ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై భారత్ చర్యలకు ఉపక్రమించింది. బంగ్లాను అస్థిరపరిస్తే.. సెవన్ సిస్టర్స్(7 ఈశాన్య రాష్ట్రాలు)ను ముక్కలు చేస్తామని బహిరంగంగా హెచ్చరించారు హస్నాత్ అబ్దుల్లా. ఈ విషయమై ఆ దేశ హైకమిషనర్ మహ్మద్ రియాజ్ హమీదుల్లాకు సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించింది ఇండియా. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. బంగ్లాదేశ్‌లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై హమీదుల్లా ముందు ఆందోళన వ్యక్తం చేసింది భారత విదేశాంగ శాఖ. ఢాకాలోని ఇండియన్ ఎంబస్సీపై బంగ్లాదేశీయులు బెదిరింపులకు పాల్పడటాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. బంగ్లాలో ఇటీవల జరిగిన



సంఘటనలకు సంబంధించి ఇండియాపై తప్పుడు కథనాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ ఘటనలకు సంబంధించి తాత్కాలిక ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించకపోవడం లేదా సరైన ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరమని భావిస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది.భారత్.. బంగ్లాదేశ్‌తో సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఆ దేశంతో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటున్నామని.. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు గుర్తు చేసింది. తాత్కాలిక ప్రభుత్వం తన దౌత్య బాధ్యతలకనుగుణంగా బంగ్లాలోని భారత మిషన్లు, పోస్టుల భద్రతను నిర్ధారించాలని ఆశిస్తున్నట్టు స్పష్టం చేసింది ఇండియా. కాగా.. గతేడాది విద్యార్థుల ఆందోళన తర్వాత బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా రాజీనామా చేశారు. నాటి నుంచి భారత్– బంగ్లా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి నాయకులు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే.. వీటిని ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది భారత్.

# ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై ఆంక్షలు వారికి రూ.10వేలు పరిహారం

**ఢిల్లీ :** ఢిల్లీలో పొగమంచు, కాలుష్యం వల్ల గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. వాయ కాలుష్యం కట్టడి కోసం నిర్మాణ పనులపై ఢిల్లీ సర్కార్ ఆంక్షలు విధించింది. అదే సమయంలో ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు రూ.10 వేల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ కార్మిక శాఖ మంత్రి కపిల్ మిశ్రా వెల్లడించారు.'గురువారం నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు తమ సిబ్బందిలో 50 శాతం మందికి తప్పనిసరిగా వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం కల్పించాలి. లేని పక్షంలో ఆయా సంస్థలపై చర్యలు తప్పవు. గత 16 రోజులుగా జీఆర్ఏపీ సేజ్– 3 అమల్లో ఉంది. ఈ పరిమితుల కారణంగా ప్రభావితమైన కార్మికులకు రూ.10వేలు పరిహారం ఇస్తాం. అదేవిధంగా జీఆర్ఏపీ స్టేజ్– 4 అమల్లో ఉన్న రోజులు కూడా కార్మికులకు పరిహారం ఇస్తాం. ఈ ప్రయోజనాలు కేవలం నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే వర్తిస్తాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది' అని కపిల్ మిశ్రా తెలిపారు.ఇక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న ఆమ్? ఆద్మీ పార్టీపై కపిల్ మిశ్రా విమర్శలు గుప్పించారు. ఈ సీజన్ వస్తే చాలు వాళ్ల ముఖ్యమంత్రి పారిపోయేవారు. కానీ మా సీఎం రోడ్డుపై ప్రజలతో ఉన్నారు. వారు దీనిని రాజకీయం చేస్తున్నారు. కాలుష్యం ఉండటం మా



తప్పే. ఎందుకంటే 30 ఏళ్ల సమస్యను ఐదు నెలల్లో తొలగించలేం' అని కపిల్ మిశ్రా అన్నారు.పలు విమానాలు రద్దుఇదిలా ఉండగా బుధవారం ఢిల్లీలో గాలి నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 328 పాయింట్లు నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకటించింది. మంగళవారంతో పోలిస్తే కాస్త మెరుగుదల కనిపించిందని తెలిపింది. ఇదిలా ఉండగా అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా పది విమానాలు రద్దు చేసినట్లు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు తెలిపారు. అటు చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో కూడా విమానా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. దట్టమైన పొగమంచు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీ, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో విమాన సేవలు తీవ్రంగా ప్రభావితమ్యాయని అన్నారు. ఢిల్లీకి వెళ్లాల్సిన అనేక విమానాలు ఇతర విమానాశ్రయాలకు మళ్లించినట్లు చెప్పారు. ఒకే రోజు పలు విమానాలు రద్దు కావడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు.కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ఏక్యూఐ 101 నుంచి 200 మధ్య ఉంటే గాలి నాణ్యత మోస్తరుగా ఉందని పరిగణిస్తారు. ఏక్యూఐ 201 నుంచి 300 మధ్య ఉంటే గాలి నాణ్యత 'పేలవంగా' ఉందని అర్థం. ఏక్యూఐ 301 నుంచి 400 మధ్య ఉంటే గాలి నాణ్యత 'చాలా పేలవంగా' ఉందని అర్థం. ఒకవేళ ఏక్యూఐ 400 దాటితే, గాలి నాణ్యత 'తీవ్రంగా తగ్గిపోయింది' అని భావిస్తారు. ఏక్యూఐ 450 దాటితే గాలి నాణ్యత అతితీవ్రంగా దెబ్బతిందనే నిర్ధారణకు వస్తారు. 500 లేదా అంతకంటే ఎక్కువ ఏక్యూఐ నమోదైతే చాలా ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యత తగ్గిందని భావిస్తారు.

# గాంధీజీకి బీజేపీ ఏపాటి విలువ ఇస్తుందో స్పష్టమైంది




**పశ్చిమబెంగాల్ :** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ' పేరును కేంద్ర ప్రభుత్వం 'పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజన' గా మార్చడాన్ని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జి మేనల్లుడు అభిషేక్ బెనర్జి తప్పుపట్టాడు. పేరు మార్చడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. అప్పట్లో రవీంద్రనాథ్ ఠాగూర్ గాంధీజీకి 'మహాత్మా' అనే బిరుదు ఇచ్చారని, మనకు ఇవ్వలేదని అభిషేక్ వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర మార్చడాన్ని బట్టి బీజేపీ మహాత్ముడికి ఇచ్చే విలువ ఏ పాటిదో స్పష్టమవుతున్నదని అన్నారు. కాగా ఇటీవల కేంద్రం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ భేటీలో ఆ నిర్ణయానికి ఆమోదముద్ర వేశారు. దీనిపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.

# ఆర్జీ కర్ హత్యాచారం కేసు కలకత్తా హైకోర్టుకు సుప్రీంకోర్టు బదిలీ

**న్యూఢిల్లీ:** ఆర్జీ కర్ హత్యాచారం కేసును కలకత్తా హైకోర్టుకు సుప్రీంకోర్టు బదిలీ చేసింది. తమ ఆదేశాల అమలును పర్యవేక్షించాలని కోరింది. స్టేటస్ రిపోర్ట్ కాపీని బాధితురాలి తల్లిదండ్రులకు కూడా ఇవ్వాలని పేర్కొంది. గత ఏడాది ఆగస్ట్ 9న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ లేడీ డాక్టర్‌పై హత్యాచారం జరిగింది. ఈ దారుణం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. బెంగాల్




డాక్టర్లు చాలా కాలం నిరసన చేశారుకాగా, సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. వైద్యుల భద్రత, వారి సమస్యలను పరిష్కరించే సిఫార్సులు రూపొందించడానికి జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో తమ ఆదేశాల అమలు కోసం ఈ కేసును కలకత్తా హైకోర్టుకు సుప్రీంకోర్టు ధర్మాసనం బదిలీ చేసింది.మరోవైపు, ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో నిందితుడైన సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను ట్రయల్ కోర్టు దోషిగా నిర్ధారించింది. ఈ ఏడాది జనవరి 20న అతడికి శిక్ష ఖరారు చేసింది. మరణించే వరకు జీవిత ఖైదు విధించింది.

# పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు పోలీసులు అలర్ట్



**గుజరాత్ :** గుజరాత్ లో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అహ్మదాబాద్ ()లోని పలు పాఠశాలలకు బుధవారం ఉదయం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు.నగరంలోని మహారాజా అగ్రసేన్ స్కూల్, వేజల్పూర్ జైడస్ స్కూల్, నిర్మాణ్ స్కూల్, డివైన్ స్కూల్, ఆవిష్కర్ స్కూల్, కలోల్ దేవ్ ఇంటర్నేషనల్ సహా ప్రముఖ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలు ఉంచినట్లు బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాఠశాలల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. విద్యార్థులు, సిబ్బందిని బయటకు పంపి క్షుణ్ణంగా సోదాలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు బెదిరింపు మెయిల్స్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ నేతలు మిస్సింగ్ డ్రగ్స్ రవాణా కేసులో పోలీసులు అరెస్ట్

**కోల్‌కతా:** ఇద్దరు బీజేపీ నేతలు అదృశ్యమయ్యారు. దీంతో వారి కుటుంబాలు ఆందోళన చెందాయి. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేయడంతో ఆ ఇద్దరు బీజేపీ నేతలను అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దిన్‌హటకు చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ బర్మాన్, మరో నేత అశుతోష్ రే మంగళవారం అదృశ్యమయ్యారు. పాత రాజకీయ కేసులో విచారణ కోసం కోర్టుకు హాజరైన తర్వాత కనిపించలేదని కృష్ణ బర్మాన్ కుటుంబం తెలిపింది. పోలీసులు వారిని అక్రమంగా నిర్బంధించినట్లు ఆరోపించింది. దీంతో ఇది రాజకీయ వివాదానికి దారి తీసింది.కాగా, ఇద్దరు బీజేపీ నేతల మిస్సింగ్‌పై పోలీసులు బుధవారం క్లారిటీ ఇచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించి కృష్ణ బర్మాన్, అశుతోష్ రేను అరెస్టు చేసినట్లు తెలిపారు. బంగ్లాదేశ్ సరిహద్దు వైపు స్కూటర్‌పై వెళుతుండగా సీతాయ్‌లోని సాగర్‌డిఘి వంతెన ప్రాంతంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. వారి వద్ద లభించిన 55 గ్రాముల యాబా మాత్రలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.మరోవైపు బుధవారం ఉదయం కూచ్ బెహార్‌లోని ఎన్డీపీఎస్ కోర్టులో ఇద్దరు నిందితులను హాజరుపరిచినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. అయితే తమ పార్టీ నేతలను తప్పుడు కేసులో పోలీసులు ఇరికించారని బీజేపీ ఆరోపించింది.

# ఐపీఎల్2026లోకి ఎంపీ కొడుకు ధర ఎంతంటే



అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్మినీ వేలంలో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసే కొన్ని సంఘటనలు జరిగాయి. ముఖ్యంగా కోల్కతా నైట్రైడర్స్( భారీ బిడ్డింగ్స్తో ఆశ్చర్యపరిచింది. రూ. 64.30 కోట్ల భారీ పర్సుతో వేలంలోకి దిగిన కేకేఆర్.. మొత్తం 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అలానే చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇద్దరు అన్ క్యాప్డ్ ప్లేయర్లను చెరో రూ.14 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. మొత్తంగా ఐపీఎల్2026 మినీ వేలం పలువురు ప్లేయర్లకు కాసుల పంట పండించింది. ఈ వేలంతో ఓ ఎంపీ కొడుకు ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. మరి.. అతడు ఎవరు, ఎంత ధర పలికాడు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం..ఐపీఎల్ 2026 మినీ వేలంలో కేకేఆర్ ఆస్ట్రేలియా స్టార్ ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్ను ఏకంగా రూ. 25.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి సంచలనం సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ రికార్డు సృష్టించాడు. అదేవిధంగా భారత అన్క్యాప్డ్ ప్లేయర్ల కోసం కూడా కోల్కతా జట్టు తమ పర్స్లో ఉన్న మొత్తాన్ని వెచ్చింది. ఆ జట్టు కొనుగోలు చేసిన మొత్తం 13 మంది ఆటగాళ్లలో స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ కుమారుడు సార్థక్ రంజన్ కూడా ఉన్నాడు. 29 ఏళ్ల సార్థక్ ను రూ. 30 లక్షల కనీస ధరకు కోల్కతా కొనుగోలు చేసింది. అతడు ఐపీఎల్కు ఎంపిక కావడం ఇదే తొలిసారి. ఇతడు దేశవాళీ క్రికెట్ లో ఢిల్లీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇక తన కుమారుడు ఐపీఎల్కు ఎంపిక కావడం పట్ల పప్పు యాదవ్ ఆనందం వ్యక్తం చేశాడు. పప్పు యాదవ్ బీహార్లోని పూర్ణియా పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 2024 ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందాడు. ఆయన ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరారు.


# ఆర్చర్ నిప్పులు చెరిగినా సెంచరీతో ఆసీస్ను నిలబెట్టిన క్యారీ





యాషెస్ సిరీస్ మూడో టెస్టులో ఇంగ్లండ్ బౌలర్ల జోరుకు ఆస్ట్రేలియా బ్యాటర్లు బ్రేకులు వేశారు. టాపార్డర్ విఫలమైనా.. అలెక్స్ క్యారీ(106) సూపర్ శతకంతో చెలరేగాడు. అడిలైడ్లో జోఫ్రా ఆర్చర్(3-29) నిప్పులు చెరిగినా.. పట్టుదలగా క్రీజులో నిలిచిన క్యారీ కెరీర్లో మూడో సెంచరీ సాధించాడు. మిడిలార్డర్లో బ్యాటింగ్కు వచ్చిన ఉస్మాన్ ఖవాజా(82) మెరుపు అర్ధ శతకంతో రాణించగా.. తొలిరోజే ఆసీస్ మూడొందలు కొట్టింది. ఆట ముగిసే సరికి 8 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది ఆతిథ్య జట్టు. సొంతగడ్డపై జరుగుతున్న యాషెస్ సిరీస్లో అదరగొడుతున్న ఆస్ట్రేలియా మూడో మ్యాచ్లోనూ గొప్పగా ఆడింది. తొలి సెషన్లో ఇంగ్లండ్ పేసర్లు జోఫ్రా ఆర్చర్(3-29), బ్రైడన్ కార్సే(2-70)ల విజృంభణతో కష్టాల్లో పడిన ఆసీస్ అనూహ్యంగా పుంజుకుంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్(10), జేక్ వెథెరాల్డ్(18)లు నిరాశపరచగా.. మార్నస్ లబూషేన్(19)ను వెనక్కి పంపిన ఆర్చర్ కంగారూ టీమ్ను దెబ్బకొట్టాడు. ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికిన కామెరూన్ గ్రీన్(0) డకౌట్గా వెనుదిరిగాడు. ఆర్చర్ ఓవర్లో కార్సే స్టన్నింగ్ క్యాచ్తో గ్రీన్ ఔట్ కావడంతో 94కే నాలుగు వికెట్లు కోల్పోయింది ఆతిథ్య జట్టు. ప్రధాన బ్యాటర్లు విఫలమైనా.. నేనున్నానంటూ ఉస్మాన్ ఖవాజా(82) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. స్వీప్ షాట్లతో అలరించిన ఖవాజా అర్ధ శతకంతో జట్టును ఆదుకున్నాడు. శతకానికి చేరువైన ఈ లెఫ్ట్ హ్యాండర్ను జాక్స్ ఔట్ చేశాక.. అలెక్స్ క్యారీ(106) విధ్వంసం కొనసాగించాడు. జోష్ ఇంగ్లిస్(32) ప్యాట్ కమిన్స్(13) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగినా.. దూకుడుగా ఆడిన క్యారీ మిచెల్ స్టార్క్(33 నాటౌట్)తో కలిసి 50 పరుగులు జోడించాడు. పెద్ద షాట్ ఆడబోయి క్యారే ఔటైనా స్టార్క్ పట్టుదలగా ఆడాడు. దాంతో తొలిరోజు ఆట ముగిసే సరికి ఆతిథ్య జట్టు 8 వికెట్లు కోల్పోయి 326 పరుగులు చేసింది. స్టార్క్ జతగా నాథన్ లియాన్(0 నాటౌట్) క్రీజులో ఉన్నారు.

# అతడితో కలిసి ఆడేందుకు ఎదురుచూస్తున్నా



మంగళవారం అబుదాబీ వేదికగా జరిగిన ఐపీఎల్ 2026 మినీ వేలంలో రవి బిష్ణోయ్ను రాజస్థాన్ రాయల్స్ రూ.7.20కోట్లకు దక్కించుకున్న విషయం తెలిసిందే. బేస్ ప్రైజ్ రూ.2కోట్లు కాగా అతడి కోసం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్రైజర్స్ హైదరాబాద్ పోటీ పడ్డాయి. చివరికి ఆర్ఆర్ వేలంలో దక్కించుకుంది. ఈ నేపథ్యంలో రవి బిష్ణోయ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు.'హోమ్ టీమ్లో ఆడే అవకాశం దక్కడం నిజంగా ఆనందంగా ఉంది. రవీంద్ర జడేజాతో కలిసి బౌలింగ్ చేయనుండటం ఎంతో బాగుంది. నా కెరీర్కు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఎందుకంటే అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. అతడు చాలాకాలంగా క్రికెట్ ఆడుతున్నాడు. ఈ ఫార్మాట్లో కేవలం భారత్లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా అతడు అత్యుత్తమ ఆల్రౌండర్. అందుకే అతడితో కలిసి ఆడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. అలాగే సవాయి మాన్సింగ్ స్టేడియంలో మాకు మంచి పిచ్ కూడా ఉంది. అక్కడ ఉన్న పొడవైన బౌండరీలు ఈ ఐపీఎల్లో మాకు కచ్చితంగా సహాయపడతాయి' అని రవి బిష్ణోయ్ అన్నాడు. రవి బిష్ణోయ్ ఇప్పటి వరకు 77 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. ఇందులో 8.22 ఎకానమీ, 31.1 యావరేజ్తో 72 వికెట్లు తీశాడు. 42 అంతర్జాతీయ టీ20ల్లో 7.36 ఎకానమీ, 19.4 యావరేజ్తో 61 వికెట్లు తీసుకున్నాడు.

# స్క్వాడ్తోనే ప్రత్యర్థులకు తలనొప్పి షురూ



డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%), ఐపీఎల్ 2026 మినీ వేలంలో కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసి తమ జట్టును మరింత పటిష్టం చేసుకుంది. అబుదాబి వేదికగా జరిగిన ఈ వేలంలో, ఆల్ రౌండర్ వెంకటేష్ అయ్యర్ను రూ. 7 కోట్లకు కొనుగోలు చేయడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్కతా నైట్ రైడర్స్ వంటి జట్లతో పోటీపడి మరీ అతన్ని సొంతం చేసుకుంది. గత సీజన్లో పంజాబ్ కింగ్స్ను ఓడించి తమ తొలి ఐపీఎల్ టైటిల్ను గెలుచుకున్న %=జదీ%, ఈసారి కూడా టైటిల్ నిలబెట్టుకునే లక్ష్యంతో ఉంది. వేలంలో కొనుగోలు చేసిన ఆటగాళ్లు:

**వెంకటేష్ అయ్యర్ (రూ. 7 కోట్లు) స్టార్ ఆల్ రౌండర్**
**మంగేష్ యాదవ్ (రూ. 5.2 కోట్లు)**
**జాకబ్ డఫీ (రూ. 2 కోట్లు) న్యూజిలాండ్ పేసర్**
**జోర్డాన్ కాక్స్ (రూ. 75 లక్షలు)**
**సాత్విక్ దేస్వాల్ (రూ. 30 లక్షలు)**
**విక్కీ ఓస్వాల్ (రూ. 30 లక్షలు)**
**విహాన్ మల్హోత్రా (రూ. 30 లక్షలు)**కనిష్క్ చౌహాన్ (రూ. 30 లక్షలు)ప్రస్తుత జట్టు, అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు : కెప్టెన్ రజత్ పాటిదార్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో పాటు తమ కోర్ టీమ్ను అలాగే కొనసాగించింది. కీలక ఆటగాళ్లు: రజత్ పాటిదార్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, కృనాల్ పాండ్యా, టిమ్ డేవిడ్. బౌలింగ్, ఆల్ రౌండర్లు: భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్వుడ్, యష్ దయాల్, నువాన్ తుషార, రసిక్ సలాం, రొమారియో షెఫర్డ్, జాకబ్ బెతెల్, స్వప్నిల్ సింగ్, సుయాష్ శర్మ, అభినందన్ సింగ్. విడుదల చేసిన ఆటగాళ్లు: లియామ్ లివింగ్స్టోన్, మయాంక్ అగర్వాల్, లుంగి ఎంగిడి, స్వస్తిక్ చికారా, మనోజ్ భాండగే, మోహిత్ రథీ. మధ్యప్రదేశ్కు చెందిన రజత్ పాటిదార్ సారథ్యంలో, వెంకటేష్ అయ్యర్ వంటి ఆల్ రౌండర్ చేరికతో సమతుల్యంగా కనిపిస్తోంది. కోహ్లీ, పడిక్కల్, సాల్ట్ వంటి బ్యాటర్లతో బ్యాటింగ్ లైనప్ బలంగా ఉండగా, భువీ, హాజిల్వుడ్ వంటి సీనియర్లతో బౌలింగ్ విభాగం కూడా పటిష్టంగా ఉంది.

# 24 క్యారెట్ల బంగారం అంటే ఏంటి



భారతీయులకు బంగారంపై ఎంత మక్కువ ఉంటుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెళ్లి, ఫంక్షన్, పండుగ ఏదైనా ముందు బంగారం గురించే చర్చ జరుగుతుంది. ఇలాంటి సమయాల్లో బంగారం ధరించి అందరిలో లగ్జరీగా కనిపించేందుకు తహతహలాడు తుంటారు. బంగారంలో చాలా రకాలు ఉన్నాయి. 24 క్యారెట్లు, 22 క్యారెట్ల బంగారం అని మీరు వింటూ ఉంటారు. బంగారం కొనుగోలు చేసేటప్పుడు లేదా పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు వీటి గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది. బంగారం ధరలు అంతకంతకూ పెరుగుతున్న క్రమంలో దీని గురించే అందరూ చర్చించుకుంటున్నారు. అసలు 24 క్యారెట్ల బంగారం అంటే ఏమిటి..? అందులో 999 లేదా 995 మధ్య తేడాలేంటి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. 24 క్యారెట్లు అంటే. బంగారం స్వచ్ఛతను రెండు విధానాల్లో కొలుస్తారు. ఒకటి క్యారెట్లు, రెండోవది సూక్ష్మత. క్యారెట్ అనేది ఇతర లోహాలతో కలిపిన బంగారం స్వచ్ఛతను నిర్ధారిస్తుంది. 24 క్యారెట్ల బంగారంలో ఇతర లోహాలను కలపరు. అందుకే దీనిని ప్యూర్ గోల్డ్గా పరిగణిస్తారు. వాస్తవానికి బంగారం పూర్తిగా స్వచ్ఛమైనదిగా ఉండదు. అత్యధిక స్థాయి స్వచ్ఛత కలిగిన దానిలో వెయ్యిలో 999.9 భాగం బంగారం ఉంటుంది. 999, 995 మధ్య తేడా ఏంటి. వెయ్యి గ్రాముల బంగారం స్వచ్ఛత స్థాయిలను 999, 995 ద్వారా అంచనా వేస్తారు. వెయ్యి గ్రాముల బంగారంలో 995 స్వచ్ఛత అంటే అర్థం ఏంటంటే.. మీరు తీసుకునే 995 గ్రాముల గోల్డ్లో 5 గ్రాములు వేరే లోహం ఉంటుంది. ఇక 999 స్వచ్ఛత అంటే ఒక గ్రాము వేరే లోహం ఉంటుంది. ఇక 999.9 స్వచ్ఛత అంటే.. కేవలం 0.1 గ్రాము మాత్రమే వేరే లోహం ఉంటుంది. 999 అనేది అనేది బంగారంలో అత్యధిక స్వచ్ఛత. ఇలాంటి బంగారాన్ని కాయిన్స్ లేదా కడ్డీలలో పెట్టుబడి పెట్టడానికి ఉపయోగిస్తారు. దీనినే బులియన్ అని పిలుస్తారు. 995 స్వచ్ఛత కలిగిన బంగారం 24 క్యారెట్లగా పరిగణించినప్పటికీ.. 999 కంటే అది పూర్తిగా స్వచ్ఛమైనదిగా ఉండదు. ధర ఎలా నిర్ణయిస్తారు..? బంగారం స్వచ్ఛతను బట్టి రేటు నిర్ణయిస్తారు. 22 క్యారెట్ల బంగారం కంటే 24 క్యారెట్ల బంగారం స్వచ్ఛత ఎక్కువగా ఉంటుంది. అందుకే 22 క్యారెట్ల కంటే 24 క్యారెట్ల గోల్డ్ రేటు ఎక్కువగా ఉంటుంది. ఇక 995 కంటే 999 స్వచ్ఛత కలిగిన గోల్డ్ రేటు అధికంగా ఉంటుంది. 995 క్వాలిటీ కంటే 999 స్వచ్ఛత కలిగిన బంగారం 0.4 శాతం ఎక్కువ రేటు ఉంటుంది. ఉదాహరణకు 995 స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.100 ఉంటే 999 క్వాలిటీది రూ.100.40గా ఉంటుంది. .

# కొత్త ఏడాదిలో వినియోగదారులకు గట్టి షాక్ ఇవ్వనున్న ఎయిర్టెల్, జియో



మొబైల్ ఇంటర్నెట్ వినియోగదారులకు వచ్చే ఏడాది పెద్ద షాక్ తగిలే అవకాశం కనిపిస్తోంది. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ ప్రకారం.. టెలికాం కంపెనీలు 4+, 5+ ప్లాన్లపై వచ్చే ఏడాది 20 శాతం వరకు టారిఫ్లను పెంచవచ్చు. 2026 ఏప్రిల్,జూన్ మధ్య టెలికాం కంపెనీలు 4+,5+ ప్లాన్ల ధరలను 16-20 శాతం పెంచుతాయని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. సెంబర్ 15 నాటి నివేదికలో.. ప్రీపెయిడ్, పోస్ట్పెయిడ్ 4%+/5+% ప్లాన్ల ధరలు 2026లో 16-20 శాతం పెరుగుతాయని మేం అంచనా వేస్తున్నాం, తక్కువ-ధర ప్లాన్లను నిలిపివేయడం, ప్రీమియం ప్లాన్లతో మాత్రమే స్ట్రీమింగ్ సేవలను చేర్చడం వంటి ఇటీవలి చర్యలు కంపెనీలు అధిక ధరలకు కస్టమర్లను సిద్ధం చేస్తున్నాయని సూచిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఎనిమిది సంవత్సరాలలో ఇది నాల్గవ ప్రధాన ధరల పెరుగుదల అవుతుంది. పరిశ్రమ 2024లో 15 శాతం, 2021లో 20 శాతం, 2019లో 30 శాతం ధరల పెరుగుదలను అంచనా వేసింది. మోర్గాన్ స్టాన్లీ ప్రకారం.. ఎయిర్టెల్ వంటి బలమైన కంపెనీలు అధిక ఆదాయాన్ని సృష్టించిన ప్రతిసారీ, బలహీనమైన కంపెనీలు వెనుకబడిపోయాయి. దీని ప్రకారం ఎయిర్టెల్ పరిశ్రమలో తన ఆదాయ వాటాను క్రమంగా పెంచుకుంటోంది, 2024 ప్రారంభంలో 36 శాతం నుండి 2028 నాటికి 40 శాతం కంటే ఎక్కువగా పెరుగుతోంది, వోడాఫోన్ ఐడియా వాటా 24 శాతం నుండి 18 శాతానికి తగ్గుతుంది. సబ్స్క్రైబర్ల విషయానికొస్తే, %ఎఱ% వాటా 2028 నాటికి 29 శాతం నుండి అంచనా వేయబడిన 22.5 శాతానికి తగ్గుతుంది. అయితే ఎయిర్టెల్ దాదాపు 32 శాతం వద్ద స్థిరంగా ఉంటుంది. ఈ వృద్ధి అక్కడితో ఆగదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2032 నాటికి రూ.370-390కి చేరుకుంటుంది, మెరుగైన డేటా ధర, పోస్ట్పెయిడ్ వినియోగదారుల పెరుగుదల, రోమింగ్ ప్యాకేజీలు, దేశంలో ప్రయాణాల పెరుగుదల దీనికి కారణం. 5 నెట్వర్క్లు దాదాపు పూర్తిగా నిర్మించబడ్డాయి. ఒకప్పుడు ఆదాయంలో 30 శాతం ప్రాతినిధ్యం వహించిన క్యాపెక్స్ ఇప్పుడు 20 శాతం కంటే తక్కువగా పడిపోతున్నందున దీని అర్థం ఎయిర్టెల్, జియోలకు అనుకూలమైన సమయాలు. 2026-27లో ఎయిర?టెల్ ఇండియా వ్యాపారం మాత్రమే 8 బిలియన్ డాలర్ల ఉచిత నగదు ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తుందని కూడా ఇది అంచనా వేసింది.

# వారెవ్వా ఈపీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్ అంటే ఇదికదా




ఈపీఎఫ్ వినియోగదారులకు సులువుగా సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకొస్తుంది. పీఎఫ్ అకౌంట్లోని డబ్బులను ఈజీగా తీసుకునే వెసులుబాటు కల్పించేందుకు టెక్నాలజీని ఉపయోగించుకుని కొత్త పద్దతులను ప్రవేశపెట్టేందుకు సిద్దమవుతోంది. అందులో భాగంగా ఏటీఎం, యూపీఐ ద్వారా తమ పీఎఫ్ ఖాతాలోని డబ్బులను తీసుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నిర్ణయం ప్రకటించి చాలా రోజులైనా ఎప్పటినుంచి అమలు చేస్తారనే దానిపై ఎటువంటి క్లారిటీ రాలేదు. దీంతో ఉద్యోగులు ఈ సదుపాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ఎప్పటినుంచి అమలు చేస్తామనేది ముహూర్తం ఖరారు చేసింది. అమల్లోకి ఎప్పటినుంచంటే. పీఎఫ్ అకౌంట్లోని సొమ్మును ఏటీఎం, యూపీఐ ఫ్లాట్ఫామ్స్ సహాయంతో విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని 2026 మార్చిలోపు అమల్లోకి తీసుకొస్తామని కేంద్ర కార్మికశాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. ఈ మేరకు దీనికి సంబంధించి కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి డాక్యుమెంట్స్ చూపించకుండా ఇక నుంచి పీఎఫ్ ఖాతాదారులు తమ అకౌంట్లోని 75 శాతం సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపారు. డబ్బులు నిమిషాల్లోనే తీసుకునేందుకు ఏటీఎం, యూపీఐ సౌకర్యం అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం సరికొత్త టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. 2026 మార్చిలోగానే ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని మాండవీయ పేర్కొన్నారు. ఏటీఎం ద్వారా ఎలా అంటే. పీఎఫ్ అకౌంట్ను బ్యాంక్ అకౌంట్తో లింక్ చేయడం ద్వారా ఖాతాదారులు డెబిట్ కార్డుతో పీఎఫ్ అకౌంట్లోని డబ్బులను సులువుగా విత్ డ్రా చేసుకోవచ్చని కేంద్రమంత్రి వివరించారు. ఈ ప్రక్రియ ఇప్పటికే చేపడుతున్నట్లు చెప్పారు. ఇక ఇప్పటికే యూఏఎన్ నెంబర్తో ఆధార్ లింక్ చేయడం పూర్తయిందని, ఇకపై బ్యాంక్ అకౌంట్తో పీఎఫ్ అకౌంట్ను లింక్ చేసే ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. ఇక నుంచి అకౌంట్లోని డబ్బులను ఉపంసహరించుకోవడానికి ఎలాంటి ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని, నిమిషాల్లోనే డెబిట్ కార్డు, యూపీఐ విధానం ద్వారా ఉపసంహరించుకోవచ్చని మాండవీయ తెలిపారు. 25 శాతం మినహాయించిగతంలో పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేసుకోవాలంటే కఠిన నిబంధనలు అమల్లో ఉండేవి. ఎందుకు విత్ డ్రా చేసుకుంటారనేది ఆధారాలతో సహా డాక్యుమెంట్స్ సమర్పించాల్సి వచ్చేది. ఆధారాలను ఈపీఎఫ్వో అధికారులు పరిశీలించి డబ్బులు అకౌంట్లో జమచేసేవారు. దీనికి రెండు లేదా మూడు రోజుల సమయం పట్టేది. ఇక పీఎఫ్ అకౌంట్లోని మొత్తం డబ్బులను విత్ డ్రా చేసుకోవడానికి వీలు పడేది కాదు. కానీ ఇప్పుడు మీ పీఎఫ్ అకౌంట్స్లో మినిమం 25 శాతం అమౌంట్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. ఇక మీరు ఎప్పుడైనా ఏటీఎం లేదా యూపీఐ విధానంలో విత్ డ్రా చేసుకోవచ్చు. దీని ద్వారా మీరు సెకన్లలోనే పీఎఫ్ డబ్బులను విత్ డ్రా చేసుకోవచ్చు.

# 'వార్ 2' తర్వాత మరో బాలీవుడ్ సినిమాలో ఎన్టీఆర్!

సినిమా తర్వాత జూనియర్ ఎన్టీఆర్ పాన్ ఇండియా స్టార్ హీరోగా మారిపోయారు. ఈ క్రమంలోనే 'వార్ 2' సినిమా ద్వారా మరోసారి బాలీవుడ్ ఆడియెన్స్ ను పలకరించాడు తారక్. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్‌కు బాలీవుడ్ లోనూ భారీ అభిమానులు ఉన్నారు. అయితే ఎన్టీఆర్ తొలి బాలీవుడ్ సినిమా 'వార్ 2' పెద్దగా ఆడలేదు. కానీ ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ మరో బాలీవుడ్ స్టార్‌తో కలిసి నటించాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ తో కలిసి మ్యాన్ ఆఫ్ మాసెస్ నటించనున్నాడని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. 'వార్ 2' చిత్రాన్ని నిర్మించిన యష్ రాజ్ ఫిల్మ్స్ నుండి వచ్చిన మరో స్పై మూవీ 'పఠాన్'లో షారుఖ్ ఖాన్ నటించాడు, ఇప్పుడు 'పఠాన్' చిత్రానికి సీక్వెల్ నిర్మించాలని వైఆర్ఎఫ్ యోచిస్తోంది. ఈ క్రమంలో 'పఠాన్' చిత్రానికి సీక్వెల్ లో షారుఖ్ ఖాన్ తో పాటు జూనియర్ ఎన్టీఆర్ నటించనున్నాడని పుకార్లు షికార్లు చేస్తున్నాయి.'వార్ 2' సినిమాలో హృతిక్ రోషన్ తో కలిసి తెరను పంచుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. మేజర్ రఘు విక్రమ్ చలపతి పాత్రలలో అదరగొట్టాడు. ఈ పాత్రకు విమర్శకుల ప్రశంసలు కూడా దక్కాయి. ఇప్పుడు అదే పాత్ర 'పఠాన్ 2' సినిమాలో కూడా ఉంటుందని తెలుస్తోంది. స్పై యూనివర్స్ లో భాగంగా ఈ మధ్యన స్పై థ్రిల్లర్ సినిమాలను ఎక్కువగా నిర్మిస్తోంది యష్ రాజ్ ఫిల్మ్స్ . అంతేకాదు ఒక సినిమా కథను మరో మూవీకి లింక్ చేస్తోంది. అలా 'పఠాన్' సినిమాలో 'టైగర్' పాత్ర పోషించిన సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో వచ్చి వెళ్లిపోయాడు. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా పఠాన్ 2 లో ఎంట్రీ ఇవ్వనున్నాడని టాక్.'నఠాన్' సినిమా 2023లో విడుదలైంది. షారుఖ్, దీపికా పదుకొనే, జాన్ అబ్రహం నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 1000 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తీయడానికి రంగం సిద్ధమైంది. కానీ జూనియర్ ఎన్టీఆర్ నిజంగా ఈ సినిమాలో నటిస్తాడా? లేదా? అన్నది క్లారిటీ రావడం లేదు. 'వార్ 2' సినిమా ఆశించిన స్థాయిలో హిట్ కాకపోవడంతో, జూనియర్ ఎన్టీఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో వేచి చూడాలి.



# నేను మనిషినే నాకు ఫీలింగ్స్ ఉంటాయి



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను అఖండ భారత్ బ్లాక్ బస్టర్ 'అఖండ 2: ది తాండవం. ఈ ప్రతిష్టాత్మకమైన చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. ఎం తేజస్విని నందమూరి సమర్పించారు. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ బోయపాటి శ్రీను విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. ఈ అఖండ విజయాన్ని ఎంత ఫీలైనా తక్కువే. ఇంకా కావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా డబ్బు కోసం తీసింది కాదు. ఈ సినిమా ప్రజలకు చేరాలని తీశాం. మన తత్వం ఏమిటి? ప్రపంచంలో ఎవరైనా మనల్ని చూసి చేతులెత్తి దండం పెడతారు ఎందుకు? మనం ఆచరించే ధర్మం కోసం. మనం బిడ్డ పుట్టగానే పేగు తెంచి దేవుడికి ముడి వేస్తాం. దేవుడు పేరు పెట్టుకుంటాం. ఎదుగుతుంటే దేవుడు దయ అంటారు. చివరికి లోకాన్ని విడిచినప్పుడు కూడా దేవుడి దగ్గరికి వెళ్ళాడు అంటాం.. మనకి కష్టం వచ్చినా దేవుడే ఆనందం వచ్చిన దేవుడే. అలాంటి అంశాలతో ఒక గొప్ప దారిని ఎంచుకుని తీసిన సినిమా ఇది. ఇది ప్రతి ఒక్కరికి చేరాల్సిన సినిమా. ఇది తప్పకుండా అందరికీ రీచ్ అవుతుంది.ఈ సినిమా చాలా పవర్ ఫుల్ గా కమర్షియల్ అంశాలతో తీయడం జరిగింది. ఆడియన్స్ కూర్చుంటే ఊపిరి బిగబెట్టుకొని చూస్తున్నారు. అలాంటి అనుభూతితో తీసిన సినిమా ఇది. అలాగే ఆయన సినిమా రిలీజ్ ఆలస్యం పై మాట్లాడుతూ.. నేను మనిషినే. నాకు ఫీలింగ్స్ ఉంటాయి. కొన్ని అనివార్య కారణాలవల్ల అలాంటి ఒక పరిస్థితి వచ్చింది. అయితే మా ఆలోచన అంతా బాలకృష్ణ గారి అభిమానుల గురించే. రెండు రోజులు ముందు చెప్తే అర్థం చేసుకుంటారు. కానీ ఒక రెండు గంటలకు ముందు టికెట్లు తీసుకుని థియేటర్స్ దగ్గరకు వెళ్లిన తర్వాత ఇలా వాయిదా అని చెప్తే ఎవరికైనా కోపం వస్తుంది. అది సహజం. ఆ క్షణం మా ఆలోచనలన్నీ అభిమానుల గురించే. అయితే వచ్చిన పరిస్థితి గురించి మేము భయపడలేదు. మాకు బాలకృష్ణ గారు ఉన్నారనే ధైర్యం ఉంది. ఆయన మాకు ఇచ్చిన సపోర్టు మర్చిపోలేము. అలాంటి పరిస్థితి వచ్చిన తర్వాత బాలయ్య గారు వచ్చి సినిమా విడుదలకి ఏం కావాలో అన్నీ చేశారు. ఆ తర్వాత అన్నీ కూడా సజావుగా జరిగిపోయాయి. సినిమా రిలీజ్ విడుదలై అఖండ విజయాన్ని సాధించింది.ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఒక మంచి సినిమా తీసి ఆశించాల్సిందే డబ్బు కాదు గౌరవం. అలాంటి గౌరవం వచ్చింది. సహజంగా థియేటర్స్ విజిట్ కి వెళ్ళినప్పుడు అందరూ నిలబడి విజిల్స్, క్లాప్స్ కొడతారు. కానీ ఈ సినిమాకి వెళ్ళినప్పుడు అందరూ లేచి చేతులెత్తి దండం పెట్టారు. నేను కూడా 'మీ అందరి స్పందన చూడడానికే వచ్చానని' అందరికీ నమస్కరించి వచ్చాను. నిజంగా ఇది చాలా గొప్ప అనుభూతి. మన ధర్మం మన తల్లి లాంటిది. మన తల్లి గురించి అద్భుతంగా చెప్పాము. మన ధర్మాన్ని మనం ఫాలో అయితే అద్భుతంగా ఉంటామని చెప్పాము. థియేటర్స్ లో చిన్న పిల్లలు ఎక్కువమంది ఉన్నారు. వాళ్ళకేరింతలు చూస్తుంటే చాలా ఆనందంగా అనిపించింది అని తెలిపారు బోయపాటి.

# లక్ అంటే ఈ అమ్మడిదే చేసిన రెండు సినిమాలు హిట్టే

స్టార్ డమ్ కోసం చాలా మంది హీరోయిన్స్ ఎంతో కష్టపడుతున్నారు.. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నారు. అలాగే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. కాగా కొంతమంది హీరోయిన్స్ మాత్రం ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. అలాగే తక్కువ సమయంలోనే స్టార్ డమ్ తెచ్చుకుంటున్నారు. ఇతర భాషలనుంచి మన దగ్గర క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. ఇప్పటికే చాల మంది హీరోయిన్ అలా స్టార్స్ గా మారినవారే వారిలానే ఇప్పుడు మరో ముద్దుగుమ్మ కూడా తెలుగులో వరుస అవకాశాలతో దుసుకుపోతుంది. రీసెంట్ గానే వరుస హిట్స్ అందుకుంది. మొన్నామధ్య ఆమె నటించిన సినిమా ఏకంగా రూ. 300కోట్ల వరకు వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. అంతే కాదు ఈ సినిమా హిట్ తో ఈ చిన్నది ఏకంగా 4 సినిమా ఆఫర్స్ అందుకుంది. ఆతర్వాత వచ్చిన సినిమా కూడా హిట్ టాక్ తెచ్చుకుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో తెలుసా.?విజయ్ దేవరకొండ సినిమాతో ఊహించని క్రేజ్.. ఈ అందాల భామను గుర్తుపట్టారా.?కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల తార.. శ్రీనిధి శెట్టి. మోడల్ గా కెరీర్ మొదలుపెట్టి ఆతర్వాత మిస్ సుప్రనేషనల్ 2016 విజేత అయ్యింది. ఈ ముద్దుగుమ్మ ప్రధానంగా కన్నడ, తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. 2015లో మిస్ కర్ణాటక , మిస్ బ్యూటిఫుల్ స్మైల్ టైటిళ్లను, 2016లో మిస్ సుప్రనేషనల్ ఇండియా టైటిల్‌ను గెలుచుకుంది. మిస్ సుప్రనేషనల్ 2016లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించి, ఈ టైటిల్‌ను గెలుచుకున్న రెండో భారతీయురాలైంది. ఇక ముద్దుగుమ్మ 2018లో కన్నడ చిత్రం %ఖ+ఫీ%: ఛాప్టర్ 1లో రీనా దేశాయ్ పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రం పాన్-ఇండియా స్థాయిలో బ్లాక్‌బస్టర్ విజయం సాధించింది. : ఛాప్టర్ 2 (2022)లో కూడా ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది.వారంలోనూ అదే రచ్చ..అతను ఇండియాలోనే అందగాడు..అప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు హీరోయిన్12 సినిమాలు చేస్తే 10 ఫ్లాప్స్.టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్.. మరో వైపు ఫిజయో థెరపిస్ట్.. ఈ వయ్యారి భామ ఎవరో తెలుసా.?రీసెంట్ గానే తెలుగులోకి అడుగుపెట్టింది. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హిట్ 3 సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అంతే కాదు ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో ఈ బ్యూటీకి ఇప్పుడు తెలుగులో వరుసగా ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే నాలుగు సినిమాలు లైనప్ చేసింది ఈ భామ. ఇటీవలే తెలుసు కదా అనే సినిమా చేసింది.. సిద్దు జొన్నలగడ్డ హీరోగా ఈ సినిమా కూడా హిట్ టాక్ తెచ్చుకుంది. ఇప్పుడు ఈ బ్యూటీ చేతిలో మరో మూడు సినిమాలు ఉన్నాయని తెలుస్తుంది.



# అందాల చిన్నది ప్రియాంక మోహన్ గురించి ఎంత చెప్పినా తక్కువే



ఈ ముద్దుగుమ్మ బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోతుంది. తాజాగా ఈ బ్యూటీ సముద్రపు ఒడ్డున నిలుచున్న అందమైన ఫొటోలు తన ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటి ప్రస్తుతం వరస సినిమాలో దూసుకెళ్తుంది. తన అద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.అందాల ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటి ప్రస్తుతం వరస సినిమాలో దూసుకెళ్తుంది. తన అద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ప్రియాంక మోహన్ నవంబర్ 20,1995న బెంగళూరులో జన్మించింది. ఈ అమ్మడు తండ్రి అరుళ్ మోహన్ తమిళనాడులో గొప్ప బిజినెస్ మ్యాన్.ప్రియాంక మోహన్ నవంబర్ 20,1995న బెంగళూరులో జన్మించింది. ఈ అమ్మడు తండ్రి అరుళ్ మోహన్ తమిళనాడులో గొప్ప బిజినెస్ మ్యాన్.ఇక ఈ చిన్నది నాని సరసన గ్యాంగ్ లీడర్ మూవీతో టాలీవుడ్‌కు పరిచయం అయ్యింది. ఈ మూవీతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తన నటన అందంతో అందరి మనసు దోచుకుంది.ఇక ఈ చిన్నది నాని సరసన గ్యాంగ్ లీడర్ మూవీతో టాలీవుడ్‌కు పరిచయం అయ్యింది. ఈ మూవీతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తన నటన అందంతో అందరి మనసు దోచుకుంది.టాలీవుడ్‌లో వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళు న్న ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్, ఈ బ్యూటీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఓజీ సినిమాలో నటించి మెప్పించింది. ఈ మూవీతో మంచి హిట్ అందుకుంది.టాలీవుడ్‌లో వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్తున్న ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్, ఈ బ్యూటీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఓజీ సినిమాలో నటించి మెప్పించింది. ఈ మూవీతో మంచి హిట్ అందుకుంది. బ్యూటీ ప్రస్తుతం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో నటిస్తూ, ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఏ మాత్రం సమయం ఉన్నా కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ కట్టిపడేస్తుంది.ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో నటిస్తూ, ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఏ మాత్రం సమయం ఉన్నా కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ కట్టిపడేస్తుంది.

# ఫిట్‌గా కనిపించే నాగార్జునకూ ఆరోగ్య సమస్యలా



టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఇప్పటికీ యంగ్‌గా కనిపిస్తూ, పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న హీరో అంటే ముందుగా గుర్తొచ్చే పేరు కింగ్ నాగార్జున. 66 ఏళ్లు వచ్చినా కూడా ఇంకా మన్మథుడిలా కనిపించే నాగ్%ౌ% తన ఫిట్‌నెస్, హెల్త్, ఫుడ్ హ్యాబిట్స్ విషయంలో ఎంత కఠినంగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన అందం, ఫిట్‌నెస్‌పై పలువురు హీరోలు కూడా బహిరంగంగానే ప్రశంసలు కురిపిస్తుంటారు.అయితే ఇంత కఠినమైన హెల్త్ డిసిప్లిన్ పాటించే నాగార్జున కూడా ఓ ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారన్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌కు నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన%ౌ% తన ఆరోగ్య సమస్య గురించి ఓపెన్‌గా వెల్లడించారు.నాగార్జున మాట్లాడుతూ%ౌ%"15 ఏళ్ల క్రితం నాకు మోకాలి నొప్పి మొదలైంది. అప్పటి నుంచి ఆ సమస్యతో బాధపడుతూనే ఉన్నాను. అయితే ఇప్పటివరకు నేను మోకాలి రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకోలేదు. సర్జరీని పూర్తిగా అవాయిడ్ చేయాలనే ప్రయత్నం చేశాను" అని తెలిపారు. మోకాలు బెటర్ అవ్వడానికి ల్యూబ్రికెంట్ ఫ్లూయిడ్స్ వాడాను. %ూా% ట్రీట్మెంట్ కూడా చేయించాను. మోకాలు లోపల రీజనరేట్ అవ్వడానికి డాక్టర్లు ఎంతో సహాయం చేశారు. ఒక్కోసారి నొప్పి లేకపోయినా కూడా నేను గ్యాప్ ఇవ్వకుండా ప్రతి రోజు ఉదయం మోకాలి కోసం రిహాబ్ చేశాను. నిరంతరం దానిపై వర్క్ చేశాను అని వివరించారు.చాలా కాలంగా ఈ మోకాలి నొప్పికి చికిత్స తీసుకుంటున్నానని, ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని నాగార్జున స్పష్టం చేశారు. నాకు సర్జరీ వద్దు. ఎంతవరకు సాధ్యమవుతుందో అంతవరకు సర్జరీని అవాయిడ్ చేయాలనే ప్రయత్నం చేస్తాను అని చెప్పారు. ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు%ౌ% నాగార్జున ఫిట్‌నెస్ వెనుక ఉన్న కష్టాన్ని, క్రమశిక్షణను మెచ్చుకుంటున్నారు. బయటకు ఎంత యంగ్‌గా కనిపించినా%ౌ% ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆయన ఎంత కష్టపడుతున్నారో ఈ మాటలతో మరోసారి స్పష్టమైందని అంటున్నారు. మొత్తానికి%ౌ% నాగార్జున ఫిట్‌నెస్ కేవలం జిమ్ వర్కౌట్ కాదు%ౌ% అది సంవత్సరాల పాటు చేసిన క్రమశిక్షణ, నిరంతర కేర్‌కు నిదర్శనమని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# అవతార్ ఫైర్ అండ్ యాష్ మూవీ థియేటర్స్‌లో సర్ప్రైజ్



హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన ప్రతిష్టాత్మక చిత్రం 'అవతార్ %–% ఫైర్ అండ్ యాష్' 3) డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విజువల్ వండర్‌గా గుర్తింపు తెచ్చుకున్న 'అవతార్' ఫ్రాంచైజీలో ఇది మూడో భాగం కావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు పీక్స్‌కి చేరాయి. ఈ నేపథ్యంలో థియేటర్ ఓనర్లకు జేమ్స్ కామెరూన్ కీలక సూచనలు జారీ చేశారు. సినిమా ప్రదర్శనలో ఎలాంటి కట్‌లు, అంతరాయాలు లేకుండా పూర్తి స్థాయిలో చూపించాలని, ముఖ్యంగా విజువల్, సౌండ్ క్వాలిటీ విషయంలో రాజీ పడవద్దని ఆయన స్పష్టం చేశారు. మూడు గంటల పదిహేడు నిమిషాల నిడివి ఉన్న ఈ సినిమాను ప్రేక్షకులు సంపూర్ణ అనుభూతితో ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఈ ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా 'అవతార్–3' రిలీజ్‌తో పాటు మరో ఆసక్తికర అంశం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా ప్రదర్శన సమయంలో పలు అంతర్జాతీయ, భారతీయ భారీ ప్రాజెక్టుల ట్రైలర్లను కూడా థియేటర్లలో చూపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ముఖ్యంగా నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పౌరాణిక చిత్రం 'రామాయణ' న్యూ ట్రైలర్‌ను 'అవతార్–3'తో పాటు ప్రదర్శించే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. జేమ్స్ పోలుస్తున్నారు. అంతేకాదు, అవతార్ పాత్రల నీలిరంగు రూపం కూడా శ్రీరాముడి రూపాన్ని గుర్తుకు తెస్తుందని భారతీయ సినీ ప్రేక్షకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'అవతార్–3' షోల్లో 'రామాయణ' ట్రైలర్ ప్రదర్శనకు మరింత ఆసక్తి నెలకొంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794